పులివెందుల జడ్పీటీసీ ఎన్నికకు నామినేషన్ దాఖలు

విశాలాంధ్ర-కడప: కలెక్టరేట్ కడపలోని జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయంలో పులివెందుల జడ్పీటీసీ ఎన్నికలకు కాంగ్రెస్ అభ్యర్థిగా తుమ్మలూరు అనిల్ కుమార్ రెడ్డి బుధవారం నామినేషన్ దాఖలు చేశారు. ఆయనతో పాటు పులివెందుల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ధృవకుమార్ రెడ్డి, జమ్మల మడుగు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి సింగం శివ మోహన్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



విశాలాంధ్ర

వైఎస్ఆర్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

గురువారం, 31 జులై 2025 8 పేజీలు

కూటమి ప్రభుత్వంతోనే

మహిళా సాధికారత సాధ్యం

- మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి
- గ్రామీణ ప్రజలకు జీవనోపాధి ధ్యేయంగా గుడ్ల అమ్మకపు బండ్ల పంపిణీ
- కలెక్టర్ శ్రీధర్

విశాలాంధ్ర-రాయచోటి: కూటమి ప్రభుత్వంతోనే మహిళా సాధికారత సాధ్యమైందని, 50వేల రూపాయల గుడ్ల అమ్మకపు బండిని జాతీయ గుడ్డు సమన్వయ కమిటీ సహకారంతో రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా అందిస్తోందని రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం సాయంత్రం రాయచోటి కలెక్టరేట్‌లో మంత్రి, జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరిలు అన్నమయ్య జిల్లాలో వివిధ ఎస్ హెచ్ జి గ్రూపుల నుండి ఎంపిక చేసిన పదిమందికి 10 గుడ్ల అమ్మకపు బండ్లను పంపిణీ చేశారు. మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వం వల్లే మహిళా సాధికారత సాధ్యమైందన్నారు. మహిళా సంఘాలు అభివృద్ధి చెందడానికి చంద్రబాబు నాయుడు గారు ఎంతో కృషి చేశారని ఆ కృషి ఫలాలే నేడు రాష్ట్రంలోని వివిధ ఎస్హెచ్జి గ్రూపుల ద్వారా మహిళలందరూ పొందుతున్నారన్నారు. మహిళా సంఘాలకు అందజేసిన గుడ్ల అమ్మకపు బండ్లు పౌష్టికాహారంతో పాటు గ్రామీణ ప్రజలకు జీవనోపాధి కలిగిస్తాయన్నారు. ఒక్కొక్క గుడ్డు అమ్మకపు బండి కయ్యే ఖర్చు 50వేల రూపాయలని, ఈ బండిని రాష్ట్ర ప్రభుత్వం లబ్ధిదారులకు ఉచితంగా అందిస్తున్నట్లుగా పేర్కొన్నారు.

2 లో

పులివెందుల జెడ్పీటీసీ పీఠంపైనే అందరూ దృష్టి సారించారు. ఇది వరకు మొత్తం ఐదు పర్యాయాలు జరిగిన జెడ్పీటీసీ ఎన్నికలలో మొత్తం మూడు సార్లు కాంగ్రెస్, రెండు సార్లు వైసిపి అభ్యర్థులు విజయం సాధించారు. ఇంత వరకు టిడిపి బోణీకొట్టనేలేదు. అయితే ఈ దఫా వైసిపి, టిడిపి అభ్యర్థుల మధ్య ప్రధాన పోటీ ఉంటుందని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. పులివెందుల జడ్పిటిసి మెంబర్ మహేశ్వర్ రెడ్డి మరణించడంతో ఉప ఎన్నిక అనివార్యమైంది. ఈ నేపథ్యంలో జడ్పిటిసి ఉపఎన్నిక నిర్వహించేందుకు ఎన్నికల అధికారులు అన్ని చర్యలు చేపట్టారు.

- విశాలాంధ్ర-పులివెందుల

అందరి దృష్టి..

పులివెందుల జెడ్పీటీసీ పీఠం పైనే

ఓటర్ల వివరాలు

పులివెందుల మండల పరిధిలో ఆరు పంచాయతీలు ఉన్నాయి. మొత్తం 10601 మంది ఓటర్లు ఉన్నారు. వీరిలో మహిళలు 5464 మంది, 5137 ఉంది ఉన్నారు. అలాగే 15 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు.

- ఎన్నికలు జరిగినవి మొత్తం ఐదు పర్యాయాలు
- మూడు సార్లు కాంగ్రెస్, రెండుసార్లు వైసిపి
- బోణీ కొట్టని టిడిపి
- వైసిపి, కూటమి మధ్యే ప్రధాన పోటీ

జిల్లా పరిషత్ ప్రాదేశిక వ్యవస్థ 1996లో ఏర్పడింది. 1996లో మొట్టమొదటిసారి జరిగిన ఎన్నికలలో వైఎస్ భాస్కర్ రెడ్డి. ఆ తరువాత 2001లో దేవి రెడ్డి జ్యోతి రెడ్డి, 2006లో దశరథ నాయక్ లు కాంగ్రెస్ అభ్యర్థులుగా గెలిచారు. అలాగే 2014లో దంపెట్ల వెంగముని, 2021లో మహేశ్వర్ రెడ్డిలో వైసిపి అభ్యర్థులుగా విజయం సాధించారు. అయితే 2023 ఫిబ్రవరి 18వ తేదీన మహేశ్వర్ రెడ్డి సిరి బండి దుర్ఘటనలో దుర్మరణం చెందాడు. దీంతో పులివెందుల జడ్పిటిసి ఉప ఎన్నిక అనివార్య మైంది. ఇది ఇలా ఉండగా రాజకీయ పరిణామాల నేపథ్యంలో టిడిపి కూడా క్రమక్రమంగా బలం పుంజు కుంటుందని ఆ పార్టీ వర్గీయులు చెబుతున్నారు. వైయస్ కుటుంబ సభ్యులకు కంచుకోటగా పేరుగాంచిన పులివెందుల ప్రాంతం లో బీటెక్ రవి, భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డిలు ఎమ్మెల్సీలుగా అలవోకగా విజయం సాధించారు. వీరి విజయం తెలుగు తమ్ముళ్లలో ఉత్సాహం నింపింది. అంతేకాకుండా ఇటీవల జరిగిన సాగునీటి సంఘాల ఎన్నికలలో కూటమి ఓటమి అభ్యర్థులు విజయదుంది మోగించారు. అలాగే 2024 పులివెందుల అసెంబ్లీ ఎన్నికలలో వైసిపి అధినేత జగన్ కు మెజారిటీ తగ్గించామని కూటమి శ్రేణులు ఘంటాపదంగా చెబుతున్నారు. ఈ పరిణామ క్రమంలో ఈ ఉపఎన్నిక వైసిపి, కూటమి అభ్యర్థుల మధ్య నువ్వా నేనా అన్న రీతిలో గట్టి పోటీ ఉంటుందని సామాజిక విశ్లేషకులు భావిస్తున్నారు. కాగా కడప ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి ఈ ఉపఎన్నికపై కీలక ప్రకటన చేశారు. జడ్పిటిసి ఉప ఎన్నికలలో మహేష్ రెడ్డి సతీమణి లేదా ఆయన కుమారుడిని నిలుపుతామని ప్రకటన చేశారు. సాధారణంగా ప్రజాప్రతినిధి హఠాన్మరణం చెందితే తదుపరి ఉప ఎన్నికల్లో సానుభూతి ఉంటుంది. ఏడాదిలో జడ్పిటిసి ఎన్నికలు జరుగునున్న నేపథ్యంలో కూటమి అభ్యర్థులు పోటీ చేస్తారా లేదా అన్న చర్చ సాగుతోంది. అటు వైసీపీ ఇటు కూటమి అభ్యర్థుల మధ్య పోటీ అనివార్యమైతే ఫలితం ఏ విధంగా ఉంటుందన్నది చర్చనీయాంశమైంది. పులివెందుల జడ్పిటిసి పీఠం ఎవరిని వరిస్తుందో వేచి చూద్దాం.

ఎన్నికల షెడ్యూల్ ఇలా..

ఈ నెల 30న ఎన్నికల నోటిఫికేషన్ జారీచేశారు. ఈ నెల 30 నుంచి ఆగస్టు 1వ తేదీ సాయింత్రం 5 గంటల వరకు నామినేషన్ల స్వీకరణ.

2 లో

ముఖ్యమంత్రి జిల్లా పర్యటనకు భద్రతా ఏర్పాట్లు పటిష్టం

- జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి
- కడప విమానాశ్రయం నుండి జమ్మలమడుగు, గండికోట వరకు భద్రతా ఏర్పాట్ల పరిశీలన

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్: ఆగస్టు 1న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జిల్లా పర్యటనలో భాగంగా.. అన్ని రకాలుగా పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి అధికారులను ఆదేశించారు. ఏఎస్ఎల్ నిర్వహణలో భాగంగా బుధవారం మధ్యాహ్నం జిల్లా కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరి.. జమ్మల మడుగు ఎమ్మెల్యే ఆది నారాయణ రెడ్డి, జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ లతో కలిసి.. జమ్మలమ దుగు నియోజకవర్గంలో రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటించే ప్రాంతాలను పరిశీలించారు. ముందుగా కడప విమానాశ్రయంతో పాటు జమ్మలమడుగు మండల పరిధిలోని అంబవరం గ్రామపంచాయతీ సమీపంలో ముఖ్యమంత్రి రాక కోసం ఏర్పాటు చేసిన హెలీప్యాడ్‌ను, అనంతరం గూడెం చెరువు గ్రామాన్ని చేరుకుని, అక్కడే ఏర్పాటు చేసిన ప్రజావేదిక సభ నిర్వహించే ప్రాంతాల్లో ఏర్పాట్లను అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ పరిశీలించారు.

2 లో

ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ

నూరు శాతం జరగాలి

విశాలాంధ్ర-రాయచోటి: అన్నమయ్య జిల్లాలో ఆగస్టు 1వ ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ జరగాలని, పింఛను పంపిణీ చేసేవారు లబ్ధిదారులతో గౌరవంగా మెలగాలని, ఉదయం 7 గంటల నుంచి పంపిణీ జరగాలని, పింఛన్ లబ్ధిదారులు అందుబాటులో ఉండాలని జిల్లా కలెక్టర్ చామకూరి అధికారులను ఆదేశించారు.

బుధవారం సాయంత్రం రాయచోటి కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో పిడి డిఆర్డిఏ, మున్సిపల్ కమిషనర్లు, డిపిఓ, ఎంపీడీవోలు, డిఎల్ డిఓలు, ఎల్డిఎం తదితర అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆగస్టు 1న జరగబోయే ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంపై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జూలై 31వ తేదీ సాయంత్రం కల్లా నగదు మొత్తాన్ని బ్యాంకుల నుంచి విత్ డ్రా చేసుకొని అందుబాటులో ఉంచుకోవాలని ఆదేశించారు. పింఛన్ల పంపిణీకి అందుబాటులో లేని వారు, ఆసుపత్రులలో చికిత్స తీసుకుంటున్నారు తప్ప మిగతా 99 శాతం పింఛన్ల పంపిణీ ఒకటో తారీకు నే జరగాలన్నారు. పింఛను లబ్ధిదారుల నుండి నగదు తీసుకున్నట్లు సమాచారం ఉంటే కఠిన చర్యలు తీసుకుంటామని ఆదేశించారు.

విద్యుత్ స్మార్ట్ మీటర్లు బిగిస్తే పగలగొడతాం

- సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర

విశాలాంధ్ర-సింహాద్రిపురం: విద్యుత్ చార్జీలు పెంచినా, స్మార్ట్ మీటర్లు బిగించినా ప్ర జా ఉద్యమం తప్పదని స్మార్ట్ మీటర్లను ఎక్క డికక్కడ పగలగొడతామని సిపిఐ జిల్లా కార్య దర్శి గాలి చంద్ర హెచ్చరించారు. బుధవా రం అంకాలమ్మ గూడూరులోని స్థానిక క ళ్యాణ మండపంలో జరిగిన సిపిఐ సింహా ద్రిపురం మండల సమితి సమావేశం జరి గింది. వారు మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు విద్యుత్ సంస్కరణ నేనే తెచ్చానని సంకల గుద్దుకోవడం కాదు ఆ సంస్కరణలు ప్రజల పైన పెను బారాలుగా మారుతున్నా యన్నారు. గతంలో విద్యుత్ సంస్కరణలు వి ద్యుత్ చార్జీలు పెంచడంతో ప్రజా తిరుగుబా టుతో ప్రభుత్వం కూలిపోయిందని గుర్తు చేశారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు సేకి, ఆ దానితో చేసుకున్న విద్యుత్ కొనుగోలు ఒ ప్పందాలు, విద్యుత్ ఒప్పందాలు అన్ని రద్దు చేస్తామని చెప్పి అధికారంలోకి రాగానే అ లాగే కొనసాగించడం ఏమిటని వారు ప్రశ్నించారు. స్మార్ట్ మీటర్ బిగించడం ఎం తోమంది విద్యుత్ వెలుగుల నుండి దూర మయ్యే ప్రమాదం ఉందన్నారు. స్మార్ట్ మీట ర్లు రద్దు చేయాలని ఆగస్టు 5న జిల్లా వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు నిర్వహిసు న్నామని. ప్రజలు రైతులు భాగస్వామ్యం కావాలని కోరారు. ఈ సమావేశంలో పులి వెందుల ఏరియా కార్యదర్శి వెంకటరాము లు, సహాయ కార్యదర్శి కొత్త కాల్వ బ్రహ్మం, జిల్లా సమితి సభ్యులు బుర్రి ఈశ్వరయ్య, నాయకులు అమీర్, అనిల్, వినయ్, సురేష్, అంకన్న, తదితరులు పాల్గొన్నారు.

పేదరిక నిర్మూలనే లక్ష్యం

విశాలాంధ్ర-పెద్ద తిప్పసముద్రం: ఆర్థికంగా ఎటువంటి ఆసరా లేని నిరుపేద కుటుంబాలను గుర్తించి వారికి ఆర్థికంగా చేయూత అందించే ముఖ్య ఉద్దేశం పి4 లక్ష్యమని తాసిల్దార్ శ్రీరాముల నాయక్ అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు పి4 కార్యక్రమాన్ని ప్రారంభించారని పై అధికారుల ఆదేశాల మేరకు గ్రామాలలో పర్యటించి నిజమైన లబ్ధిదారులను ఎంపిక చేస్తున్నట్లు ఆయన తెలిపారు. మండలంలోని రంగసముద్రం పంచాయతీలో పంచాయతీ కార్యదర్శి రంగారెడ్డి, వీఆర్వో రామకృష్ణ, గ్రామ సర్పంచ్ శివప్రసాద్, ఎంపీటీసీ సభ్యుడు సుజాత సుబ్రహ్మణ్యం, ఎఫ్‌పిఓ చైర్మన్ నాగరాజు మాజీ ఎంపిటిసి భాస్కర్ తో కలిసి గ్రామంలో ఇంటింటి సర్వే నిర్వహించారు. ప్రతి ఇంటికి వెళ్లి స్థితిగతులు తెలుసుకొని ప్రభుత్వానికి పంపనున్నట్లు తెలిపారు.

సిపిఐ మహాసభలు జయప్రదం చేయండి

- సిపిఐ జిల్లా కార్యదర్శి పిఎల్ నరసింహులు

విశాలాంధ్ర-మదనపల్లె: సిపిఐ అన్నమయ్య జిల్లా రెండవ మహాసభలు జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి పిఎల్ నరసింహులు, కార్యవర్గ సభ్యులు కృష్ణప్ప, సాంబశివ తెలిపారు. సిపిఐ మదనపల్లి పట్టణ మహాసభ బుధవారం స్థానిక ఎస్టియు కార్యాలయంలో నిర్వహించారు. ముఖ్య అతిథులుగా హాజరైన జిల్లా కార్యదర్శి పిఎల్ నరసింహులు మాట్లాడుతూ ప్రభుత్వాలు మారినా పాలకులు మారిన అన్నమయ్య జిల్లా అభివృద్ధికి నోచుకోలేదన్నారు. కూటమి ప్రభుత్వం మెడికల్ కళాశాలను పి4 పేరుతో కార్పొరేట్ కంపెనీలకు అప్పగిస్తుందని, పేదలకు ప్రభుత్వ వైద్యాన్ని పూర్తిగా దూరం చేస్తుందన్నారు. బిటి కళాశాల అభివృద్ధి చేస్తామని పైకి చెబుతూనే, ఇంకో వైపు బిటి కళాశాలకు చితిని పేరుస్తున్నారన్నారు. త్వరలోనే కళాశాల పాలకులు, అవినీతి పరులైన కొంతమంది చేస్తున్న కుట్రల పైన సిపిఐ, ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టబోతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో నియోజకవర్గ కార్యదర్శి మురళి, సిపిఐ నాయకులు మాధవ్, రెడ్డి శేఖర్, తిరుమలప్ప, దేవా, ముబారక్ తదితరులు పాల్గొన్నారు.

బంగారు కుటుంబాలను దత్తత



విశాలాంధ్ర-సంబేపల్లె: మండలంలోని నాగిరెడ్డిగారిపల్లె గ్రామంలో పి-4 సర్వేలో గుర్తించిన 20 కుటుంబాలను యువగలం కోఆర్డినేటర్ మండిపల్లె సిద్ధారెడ్డి దత్తత తీసుకున్నట్లు ఎంపీడీవో రామచంద్ర తెలిపారు. బుధవారం మొటుకువాండ్లపల్లి బండ కాడపల్లిలో బంగారు కుటుంబాలతో కలిసి మాట్లాడారు. బంగారు కుటుంబాల దత్తత తీసుకోవడం పట్ల మండిపల్లి సిద్ధారెడ్డిని అభినందించారు. కార్యక్రమంలో సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ఆర్పీఐ సమన్వయకర్తగా నారాయణ నియామకం

విశాలాంధ్ర-పీలేరు: రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా (భీమ్ రావ్ అంబేద్కర్) రాష్ట్ర కార్యదర్శిగా తమనం భూషణంని, రాయలసీమ సమన్వయకర్తగా గుత్తం నారాయణని, అన్నమయ్య జిల్లా అధ్యక్షులుగా నక్క వెంకట రమణని నియమిస్తూ నియామక పత్రాన్ని అందజేసిన ఆర్పీఐ (భీమ్ రావ్ అంబేద్కర్) రాష్ట్ర అధ్యక్షులు మాన్యశ్రీ డాక్టర్ ఉప్పులేటి దేవి ప్రసాద్, నూతనంగా నియమింపబడ్డ ఆర్పీఐ నాయకులు మాట్లాడుతూ ఆర్పీఐ (బి.ఎ) పార్టీ జాతి, వర్గం, మత, లింగ భేదాలు లేకుండా సమానత్వాన్ని పాటించాలి అని అదేవిధంగా అణగారిన, శోషిత, దళిత, బహుజన వర్గాలకు సమాన అవకాశాలు కల్పించి సామాజిక సమానత్వం కోసం పాటుపడు తుందని తెలిపారు.

కూటమి ప్రభుత్వంతోనే మహిళా సాధికారత సాధ్యం

మొదటి పేజీ తరువాయి

ముఖ్యంగా గ్రామీణ ప్రజలు గుడ్లు తినడం అలవాటు చేసుకునే విధంగా ఈ గుడ్ల అమ్మకపు బండ్లు తోడ్పడతాయన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో నివసిస్తున్న ప్రజలకు పౌష్టికాహారాన్ని అందివ్వడం, జాతీయ గుడ్డు సమన్వయ కమిటీతో కుదుర్చుకున్న అవగాహన ఒప్పందం మేరకు ఈ గుడ్ల అమ్మకపు బండ్లు పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈ ఒప్పందం ప్రకారం 2025-26 సంవత్సరంలో రాష్ట్రంలోని అన్ని జిల్లాలకు మొత్తం 1000 ఎస్‌హెచ్‌జి గ్రూపులలోని ఒక్కొక్క సభ్యురాలికి ఒక గుడ్డు అమ్మకపు బండి చొప్పున మొత్తం 1000గుడ్డు అమ్మకపు బండ్లను సరఫరా చేయనున్నారన్నారు. లబ్ధిదారులకు గుడ్ల అమ్మకపు బండితోపాటు 15రకాల వంట పాత్రలు కూడా అందజేయబడ్డాయన్నారు. ఎల్ఈడి బల్బు, గ్యాస్ స్టవ్, హాట్ బాక్స్, స్పూన్స్, కట్టరు, నూడిల్స్ పాను, వాటర్ క్యాన్, వంటి 15రకాల వంట సామాగ్రి అందజేయబడ్డాయన్నారు. పిడి డిఆర్డిఏ సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

కోటపల్లి పాఠశాల అభివృద్ధిలో మైలురాయి

విశాలాంధ్ర-పీలేరు: కోటపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (బాలురు)లో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్డు బుధవారం ప్రారంభోత్సవం జరిగింది. పాఠశాల స్కూల్ కమిటీ చైర్ పర్సన్ కాంతమ్మ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ, పాఠశాల అభివృద్ధే తమ ప్రథమ కర్తవ్యం అని పేర్కొన్నారు. విద్యార్థుల అభ్యాసానికి అనువైన వాతావరణం కల్పించడమే లక్ష్యంగా ఉండే తాము, సౌకర్యాల లోపం లేకుండా పాఠశాలను ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు నారాయణ రెడ్డి, రేణుకా దేవి, ఉపాధ్యాయులు సుదర్శన, సురేంద్ర రెడ్డి, కాంట్రాక్టర్లు మల్లికార్జున రెడ్డి, నారాయణ రెడ్డి, ఇంజనీరింగ్ అసిస్టెంట్ మనోహర్ పాల్గొన్నారు.

అనారోగ్య కారణాలతో యువకుడి ఆత్మహత్య

విశాలాంధ్ర-లింగాల: మండలంలోని తాతి రెడ్డిపల్లె గ్రామంలో బుధవారం ఉదయం వి షాదం చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన ఎర్ర మేకల భరత్ కుమార్ (23) తన నివా సంలో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నా డు. ఈ ఘటనపై సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని విచారణ ప్రారంభించారు. పోలీసుల తెలిపిన వివరాల ప్రకారం, కొంతకాలంగా భరత్ కుమార్ కంటి చూపు సంబంధిత సమస్యతో బాధపడుతున్నాడు. చూపు స్పష్టంగా కనిపించకపోవడంతో పలుచోట్ల హాస్పిటళ్లలో చికిత్స కోసం తిరుగుతూ తీవ్ర ఆందోళనకు గురైనట్టు తెలుస్తోంది. ఆరోగ్య సమస్యల కారణంగా మానసికంగా కుంగిపోవడంతోనే అతడు ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడని ప్రాథమికంగా నిర్ధారణకు వచ్చామని వారు తెలిపారు. ఆత్మహత్యకు ముందు భరత్ ఒక సూసైడ్ నోట్ రా శాడు. అందులో, "నా చావుకు ఎవరూ బాధ్యులు కారు. నా చావుకు నేనే కారణం రోజు హాస్పిటల్‌ల చుట్టూ తిరగలేకపో తున్నా చాలా ఇబ్బందిగా వుంది" అని పేర్కొన్నాడు. ఈ విషయాన్ని హెడ్ కానిస్టేబుల్ రైటర్ రాజు వెల్లడించారు. చిన్న వయసులోనే భరత్ ఆత్మహత్య చేసుకోవడంతో కుటుంబ సభ్యులు, బంధువులు విషా దంలో మునిగిపోయారు. పోలీస్ అధికారులు కేసు నమోదు చేసి, సూసైడ్ నోట్ స్వాదీనం చేసుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం పులివెందుల ఏరియా హాస్పిటల్‌కు తరలించారు.

పులివెందుల జెడ్పీటీసీ పీఠం పైనే అందరి దృష్టి..

మొదటి పేజీ తరువాయి

2న నామపత్రాల పరిశీలన. 3వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు తిరస్కరణకు గురైన వాటిపై అప్పీలేట్ అధికారికి ఫిర్యాదు చేసుకోవచ్చు. 5వ తేదీ మధ్యాహ్నం 3 గంటల్లోపు నామినేషన్ల ఉపసంహరణ. అదేరోజు మధ్యాహ్నం 3 గంటల తర్వాత పోటీ చేసే అభ్యర్థుల తుది జాబితా వెల్లడి. 12న ఉదయం 7గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు ఎన్నికలు. 13న రీపోలింగ్ అవసరమైతే ఉదయం 7నుంచి సాయంత్రం 5గంటల వరకు నిర్వహణ. 14న ఓట్ల లెక్కింపు ప్రక్రియ ఫలితాల వెల్లడించనున్నట్లు అధికారులు తెలిపారు.

ముఖ్యమంత్రి జిల్లా పర్యటనకు భద్రతా ఏర్పాట్లు పటిష్టం

మొదటి పేజీ తరువాయి

ఈ సందర్భంగా సభాస్థలి ప్రాంతంలో భద్రతా ఏర్పాట్లు, ప్రోటోకాల్ నిబంధనల మేరకు పాటించాల్సిన నియమాలపై అధికారులకు సూచనలు, సలహాలు జారీచేశారు. అనంతరం సాయంత్రం.. ముఖ్యమంత్రి పార్టీ కార్యకర్తలతో సమావేశం నిర్వహించే నానుబాల యల్లప్ప ఫంక్షన్ హాలులో.. భద్రతా ఏర్పాట్లను జిల్లా కలెక్టర్, ఎస్పీలు పరిశీలించి సంబంధిత అధికారులకు పలు సూచనలు జారీ చేశారు. అనంతరం ఎఎస్ఎల్‌లో భాగంగా.. గండికోట పర్యాటక క్షేత్రాన్ని చేరుకుని.. అక్కడి హెలిప్యాడ్ ను, ముఖ్యమంత్రి పాల్గొనే ప్రాంతాల్లో ఏర్పాట్లను పరిశీలించి ముఖ్యమంత్రి పర్యటన కార్యక్రమాల్లో పాల్గొనే అధికారులంతా బాధ్యతగా విధులు నిర్వహించాలని ఆదేశించారు. పారిశుద్ధ్య పనులు పక్కాగా వుండాలని, అలాగే త్రాగు నీటి కొరత లేకుండా చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కడప ఎయిర్ పోర్టు నుండి ముఖ్యమంత్రి ప్రయాణించే రోడ్డు మార్గం వెంట ప్రోటోకాల్ మేరకు కట్టుదిట్టమైన భద్రతా చర్యలను పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జమ్మలమడుగు, బద్వేలు, కడప ఆర్డిఓలు సాయిశ్రీ, చంద్రమోహన్, జాన్ ఇర్విన్, స్థానిక యువ నాయకులు భూపేష్ రెడ్డి, సీఎం సెక్యూరిటీ అధికారులు, విద్యుత్, ఆర్ అండ్ బి, పీఆర్ శాఖల ఇంజనీర్లు, రెవెన్యూ, వివిధ శాఖల జిల్లా అధికారులు, పోలీసు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ముగ్గురిపై కేసు నమోదు - ఏఎస్ఐ అయూబ్ ఖాన్

విశాలాంధ్ర-సుండుపల్లె: మండల పరిధిలోని జీ రెడ్డివారిపల్లె పంచాయతీలో గ్రామస్తుల ఫిర్యాదుతో రెవెన్యూ అధికారులు సర్వే చేస్తుండగా అదే గ్రామానికి చెందిన ఆంజనేయులు నాయుడుపై జొన్నల అరుణ్‌కుమార్‌తో పాటు మరో ఇద్దరు దాడికి పాల్పడినట్లు ఆంజనే యులు నాయుడు ఫిర్యాదు మేరకు ఏఎస్ఐ ఆ యుబ్ ఖాన్ కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

అమ్మ పేరుతో ఒక మొక్క నాటండి

విశాలాంధ్ర-పీలేరు: వివిఎస్ఎన్ సిద్ధార్థ టెక్నో స్కూల్ ఆవరణలో ఏక్ పేడ్ మాకే నాం అమ్మ పేరుతో ఒక మొక్క కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమం వివిఎస్ఎన్ సిద్ధార్థ విద్యాసంస్థల కరస్పాండెంట్ వి. మాధవి అధ్యక్షతన, పీలేరు బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ డా. పొత్తూరి శ్రీకాంత్ పర్యవేక్షణలో జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన భారత 13వ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడు కుమార్తె, స్వర్ణ భారత్ ట్రస్ట్ వ్యవస్థాపకురాలు దీప వెంకట్ మర్యాదపూర్వకంగా కలిసి ఎన్.టి. రామారావు రాజకీయ జీవిత చరిత్ర - మావెరిక్ మెస్సీయ - ఏ పొలిటికల్ బయోగ్రఫీ ఆఫ్ ఎన్.టి.రామారావు అనే ఆంగ్ల పుస్తకాన్ని అందజేయడం జరిగింది. ఈ గ్రంథాన్ని సీనియర్ జర్నలిస్ట్ శ్రీ కందుల రమేష్ రచించగా, దీనిని వెంకయ్య నాయుడు 2021 లో హైదరాబాద్‌లో ఆవిష్కరించారు.

ఉప ముఖ్యమంత్రి ఆదేశాలను బేఖాతరు చేస్తున్న ఫారెస్ట్ అధికారులు

విశాలాంధ్ర-రైల్వేకోడూరు: రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ అదేశాలను ఫారెస్ట్ అధికారులు బేఖాతరు చేస్తున్నారని బస్సు ప్రయాణికుల నుంచి విమర్శలు వినిపిస్తున్నాయి. వన్య ప్రాణులకు రక్షణ కల్పించడంలో ఫారెస్ట్ అధికారులు ఘోర వైఫల్యం చెందారాని ప్రయాణికుల నుంచి విమర్శలు వస్తున్నాయి. బుధవారం బాలపల్లి ఫారెస్ట్ పరిధిలో కడప రేణిగుంట జాతీయ రహదారిపై జింకలు తిరగడం ఆర్టీసీ బస్సు ప్రయాణికుల చూపులో పడ్డాయి. వన్య ప్రాణాలు జాతీయ రహదారిపైకి రావడం వలన ప్రమాదాలు పొంచి ఉన్నాయి. ఫారెస్టు అధికారుల పనితీరు చేతులు కాలాక ఆకులు పట్టుకున్న చందంగా మారింది. అడవి జంతువులకు ఎక్కడ ఏలాంటి హాని జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని, స్థానిక ప్రజలలో చైతన్యం తీసుకురావాలని ఉప ముఖ్యమంత్రి పదేపదే చెబుతున్నా సంబంధిత ఫారెస్ట్ అధికారుల చెవికి ఎక్కలేదని స్థానికుల నుండి విమర్శలు వస్తున్నాయి.

ఆశా మహాసభలు జయప్రదం చేయండి

గోడపత్రాల ఆవిష్కరణ

విశాలాంధ్ర-కడప రూరల్ : ఆగస్టు 30, 31వ తేదీలలో కడపలో జరుగుతున్న ఏపీ ఆశా వర్కర్స్ యూనియన్ (ఎఐటియుసి) మూడవ రాష్ట్ర మహాసభలు జయప్రదం చేయాలని ఏపీ ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా గౌరవాధ్యక్షులు గుంటి వేణుగోపాల్, జిల్లా ఉపాధ్యక్షురాలు టి.అనసూయ, కోశాధికారి సి. అమ్ములు, నగర అధ్యక్ష, కార్యదర్శులు ఎ.లక్ష్మీనరసమ్మ, బి. శాంతమ్మ ఆశాలకు పిలుపునిచ్చారు. బుధవారం ఏఐటియుసి జిల్లా కార్యాలయంలో యూనియన్ నగర సమితి ఆధ్వర్యంలో గోడపత్రాలను ఆవిష్కరించి అనంతరం జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ గత 17 సంవత్సరాలుగా ఆశా కార్యకర్తల సమస్యలపైన అలుపెరుగని పోరాటం చేస్తున్న ఏపీ ఆశా వర్కర్స్ యూనియన్ రాష్ట్ర మహాసభలు కడపలో నిర్వహించడం చాలా సంతోషించదగ్గ విషయం అన్నారు. ఈ కార్యక్రమంలో ఆశావర్కర్ యూనియన్ నాయకులు సి. అనసూయ, రాణి, విజయలక్ష్మి, వెంకటసుబ్బమ్మ తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల సంక్షేమాన్ని విస్మరిస్తే పోరాటాలకు సిద్ధం: ఏఐటీయూసీ

విశాలాంధ్ర-కడప రూరల్ : కేంద్ర రాష్ట్ర కూటమి ప్రభుత్వాలు ఎన్నికలకు ముందు అధికారంలోకి వస్తే కార్మిక సంక్షేమాన్ని అమలు చేస్తామని హామీ ఇచ్చిందని, నేడు ఆ హామీ మరిచిపోయి కార్మికులను అణగదొక్కే నిర్ణయాలు చేపడుతున్నాయని ఏఐటీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్ నాగ సుబ్బారెడ్డి అగ్రహం వ్యక్తం చేశారు. ఏఐటియుసి జిల్లా ఆఫీస్ బేరర్స్ సమావేశం స్థానిక హెూచిమిన్ భవన్ యందు ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు గుంటి వేణుగోపాల్ అధ్యక్షతన సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా నాగసుబ్బారెడ్డి మాట్లాడుతూ నిత్యావసర సరుకుల ధరలు కరెంటు ఛార్జీలు తదితర భారాలు మోయలేక కుటుంబాలు అర్ధాకలితో కార్మికులు గడుపుతున్నాయని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక నిధిని కేటాయించాలని, నాలుగు లేబర్ కోడ్లను రద్దుచేసి కార్మికులను బానిసత్వం నుంచి విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఏఐటీయూసీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కే మల్లికార్జునరెడ్డి డిప్యూటీ జనరల్ సెక్రెటరీ కెసి.బాదుల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాసులురెడ్డి మంజుల చాంద్ బాషా సహాయ కార్యదర్శిలు మద్దిలేటి లింగన్న మస్తాన్ లు పాల్గొన్నారు.

మా భూములు మాకు ఇవ్వాలని దళితుల నిరసన

విశాలాంధ్ర - బద్వేలు : బద్వేల్ మున్సిపాలిటీ పరిధిలోని మడకలవారిపల్లె దళితులకు 1972 సంవత్సరంలో 36 కుటుంబాల వారికి ఒకరికి 2 ఎకరాల 50 సెంట్లు వంతున సర్వే నెంబర్ 1754 నుండి1760 వరకు జెడ్ హెచ్ డి సి ద్వారా భూములు ఇవ్వడం జరిగింది జిల్లా యస్ సి కులాల డెవలప్మెంట్ కార్పొరేషన్ కింద 36 మంది దళితుల భూములు డెవలప్మెంట్ చేయించి బోర్లు వేయించడం కూడా జరిగింది నీళ్లు సరిగా పడకపోవడం వల్ల కొంతమంది బీడు భూములుగా ఉండటం గమనించి వైసీపీ ప్రభుత్వంలోని బడానాయకులు జగనన్న స్మార్ట్ సిటీ పేరుతో కొంత భూమిని లాక్కోవడం జరిగిందని దళితులు అధికారులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా ఎన్నిసార్లు అర్జీ ఇచ్చినా వారి పంతం నెగ్గించుకొని జగనన్న స్మార్ట్ సిటీ పేరుతో లేఅవుట్ వేయడం జరిగింది, వైసిపి ప్రభుత్వం తర్వాత కూటమి ప్రభుత్వం రావడంతో తిరిగి విధంగా బుధవారం నాడు మరలా భూములు అభివృద్ధి చేస్తుండగా మడకలవారిపల్లె దళితులు రోడ్డుపై నిరసన కార్యక్రమం చేపట్టారు. ఒక బాధితుడు పెట్రోల్ పోసుకొని ఆత్మహత్య ప్రయత్నం చేయడంతో హుటాహుటిన పోలీసులు అక్కడకి చేరుకొని గ్రామస్థులతో అధికారులతో మాట్లాడకుని సమస్యను సామరస్యంగా పరిష్కరించుకోవాలని సూచించారు రోడ్డుపై బైఠాయించి రాకపోకలకు అంతరాయం కలిగించరాదని కోరారు ఈ సందర్భంగా దళిత నాయకులు మాట్లాడుతూ పేదల భూములు జోలికి వస్తే ఎటువంటి ఆందోళన కార్యక్రమం కైనా చేస్తామని తెలిపారు. వాహనాల రోడ్డు మీద నిలిచిపోవడంతో ట్రాఫిక్ జామ్ అయి కొంత ఇబ్బంది కలిగినప్పటికీ ఈ విషయంలో దళితులు తమ నిరసన కార్యక్రమాన్ని ఎమ్మార్వో కార్యాలయం దగ్గర చేపడతామని తెలిపారు. ప్రభుత్వ అవసరాలకు దళితులకు చెందిన భూములే కావలసి వచ్చిందా అగ్రకులస్తులు భూములను తీసుకోవడం లేదని మా భూములుతీసుకొని జగనన్న స్మార్ట్ సిటీ పేరుతో సిటీ ఏర్పాటు చేయడం తగదని అధికారులు మాకు న్యాయం చేయాలని కోరారు.

మైనర్ ఇరిగేషన్ వాటర్ బాడీస్ సెషన్స్ కోసం శిక్షణా కార్యక్రమం

విశాలాంధ్ర-గాలివీడు : ఏడవ మైనర్ ఇరిగేషన్, రెండవ వాటర్ బాడీస్ సెషన్స్ కోసం శిక్షణా కార్యక్రమం నిర్వహించినట్లు తాహసీల్దార్ భాగ్యలత పేర్కొన్నారు. బుధవారం స్థానిక తాసీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ స్టాటికల్ ఆఫీసర్ బి.రామ్మోహన్ నాయక్, డిప్యూటీ తాసీల్దార్ నారాయణ రావుతో కలసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నీటి వనరులపై సమగ్ర సమాచారం సేకరించడమే లక్ష్యంగా పెట్టుకుని, సుస్థిరమైన ప్రణాళిక పథకాలను రూపొందించడంలో సహాయపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వీఆర్వోలు, అసిస్టెంట్ స్టాటికల్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ఒంగోలులో జరగనున్న రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలి

సిపిఐ నగర కార్యవర్గ సమావేశంలో జిల్లా కార్యదర్శి గాలి చంద్ర

విశాలాంధ్ర-కడప రూరల్ : భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) రాష్ట్ర 28వ మహాసభలు ఒంగోలులో ఆగస్టు 20 నుండి 25 తేది వరకు జరుగుతున్నాయని, 23వ తేదీన జరిగే మహా ప్రదర్శన, బహిరంగ సభకు భారీగా తరలిరావాలని సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర పిలుపునిచ్చారు. బుధవారం సిపిఐ జిల్లా కార్యాలయంలో జరిగిన సిపిఐ నగర కార్యవర్గ సమావేశంకు హాజరైన గాలి చంద్ర మాట్లాడుతూ సిపిఐ సంస్థాగతంగా శాఖలు, మండలాలు, పట్టణాలు, నగరాలు ఏరియాలు, జిల్లాల మహాసభలు పూర్తి చేసుకొని ఆగస్టు 20 నుండి 25 వరకు ఒంగోలులో రాష్ట్ర మహాసభలు నిర్వహించుకుంటున్నట్లు పేర్కొన్నారు. గత మూడు సంవత్సరాల కాలంలో పార్టీ ఉద్యమం, ప్రస్తుత రాజకీయ, సామాజిక సమస్యలపై చర్చించి రాష్ట్ర సమగ్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమంపై భవిష్యత్ ఉద్యమ కార్యాచరణ ఉంటుందన్నారు. దేశంలో అనేక కులాలు, మతాలకు చెందిన ప్రజలు ఐక్యంగా ఉన్నారంటే కేవలం బీఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగతోనే అని తెలిపారు. మోదీ, బాబు డబుల్ ఇంజన్ సర్కార్ రాష్ట్రాన్ని అప్పులు రాష్ట్రంగా మార్చారని, రాష్ట్రాభివృద్ధి కోసం కేంద్రం చేసిందేమీ లేదనీ విమర్శించారు. ఆగస్టు 23న ఒంగోలులో జరగనున్న రాష్ట్ర మహాసభల ర్యాలీ బహిరంగ సభలను విజయవంతం చేయాలన్నారు. ఈ సమావేశంలో సిపిఐ నగర కార్యదర్శి యన్.వెంకట శివ, సీనియర్ నాయకులు టక్కోలి మనోహర్ రెడ్డి, నగర సహాయ కార్యదర్శి లు మద్దిలేటి ,శంకర్ నాయక్, నగర కార్యవర్గ సభ్యులు బ్రహ్మం, మల్లికార్జున, లింగన్న, నాగరాజు, భాగ్యలక్ష్మి, నాగిరెడ్డి, నరసింహులు, నారాయణ, పకీరప్ప, ఆచారమ్మ, నిర్మలమ్మ, ప్రదీప్, సంగీత, నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

సాంఘిక సంక్షేమ హాస్టళ్ళపై అధికారులు స్పందించాలి

వైసిపని నియోజకవర్గ విద్యార్థి విభాగం అధ్యక్షులు సాయి కుమార్ రెడ్డి

విశాలాంధ్ర-చెన్నూరు : ప్రభుత్వ సాంఘిక సంక్షేమ హాస్టల్లో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలు, అక్కడ ఉన్నటువంటి పరిస్థితుల పై సంబంధిత అధికారులు హాస్టలను ఎప్పటికప్పుడు తనిఖీ చేయాలని వైఎస్ఆర్సిపి కమలాపురం నియోజకవర్గ విద్యార్థి విభాగం అధ్యక్షులు గుమ్మల్ల సాయికుమార్ రెడ్డి తెలిపారు. మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పిలుపుమేరకు రాష్ట్రవ్యాప్తంగా సంక్షేమ హాస్టల్ల బాట కార్యక్రమంలో భాగంగా ఇప్పటికే కమలాపురం నియోజకవర్గంలోని బీసీ, ఎస్సీ, ఎస్టీ హాస్టల్లను సందర్శించడం జరిగిందని ఆయన అన్నారు. అందులో భాగంగా చెన్నూరు ప్రభుత్వ సాంఘిక సంక్షేమ బాలుర వసతి గృహాన్ని మంగళవారం రాత్రి పరిశీలించి అక్కడ విద్యార్థులతో వారి సమస్యలను అడిగి తెలుసుకోవడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఆయన హాస్టల్ విద్యార్థుల సమస్యల గురించి మాట్లాడుతూ చెన్నూరు ప్రభుత్వ సాంఘిక సంక్షేమ బాలుర వసతి గృహంలో ఇప్పటివరకు విద్యార్థులకు మెను ప్రకారం భోజనంలో గుడ్డు అందించడం లేదని విద్యార్థులు చెప్పినట్లు ఆయన తెలిపారు. హాస్టళ్లకు సంబంధించిన విషయాలను విద్యార్థి విభాగ నాయకులకు చెబితే వారిని అక్కడ సిబ్బంది ఏ విధంగానైనా ఇబ్బంది పెట్టే అవకాశం ఉందని ఈ విషయాలు విద్యార్థులు క్షుణ్ణంగా తమకు తెలియజేశారని ఆయన అన్నారు. అధికారులు సమస్యలపైనే కాకుండా, విద్యార్థులతో మమేకమై వారి కష్టసుఖాలను అడిగి తెలుసుకున్నప్పుడు వారి సమస్యలు చెప్పడం జరుగుతుందని అధికారులు ఆ దిశగా ప్రయత్నాలు చేయడం లేదని ఇది సరైన పద్ధతి కాదని ఇప్పటికైనా అధికారులు స్పందించి విద్యార్థుల సమస్యలను పరిష్కరించి వారికి మెరుగైన విద్యను అందించే దిశగా కృషి చేయాలని ఆయన తెలిపారు. వైఎస్ఆర్సిపి నాయకులు టివిన్ చంద్రారెడ్డి, మహేష్, విద్యార్థి విభాగం నాయకులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరి యువకులకు తీవ్ర గాయాలు

108 వాహనం ద్వారా ప్రభుత్వ ఆసుపత్రికి తరలింపు

విశాలాంధ్ర -బ్రహ్మంగారిమఠం : మండల పరిధిలోని మల్లేపల్లి ప్రధాన రహదారి వెళ్లే దారిలో గంగిరెడ్డి పల్లె తోట్లపల్లె సమీపంలో రెండు బైకులు ఢీకొట్టడంతో విద్యార్థులకు తీవ్ర గాయాలు గ్రామస్తులు సహాయంతో 108 వాహనం ద్వారా పొద్దుటూరు ప్రభుత్వ హాస్పిటల్ లకు మెరుగైన చికిత్స కొరకు తరలించారు వివరాలకు మేరకు మండల పరిధిలోని భగత్ సింగ్ కాలనీకి చెందిన సుబ్బయ్య కుమారుడు సూరి అంబేద్కర్ నగర్ చెందిన సురేంద్ర అనే యువకుడు బైక్ తన పని కోసం వెళ్లి తిరిగి వస్తుండగా ఎదురుకొస్తున్న సూరి బైక్ను ఢీకొట్టడంతో ఇరువురికి తీవ్ర గాయాలు కావడంతో పక్కనే రైతులు పొలం పనులు చేసుకుంటూ వీరిని గమనించి వెంటనే 108 వాహనానికి సమాచారం ఇవ్వడంతో వారిని మెరుగైన చికిత్స కొరకు ప్రొద్దుటూరు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు ప్రస్తుతం చికిత్స పొందుతున్నట్లుగా 108 వాహన సిబ్బంది సమాచారం తెలిపారు.

ప్రతి గ్రామంలోస్వామిత్వ సర్వే తప్పనిసరి

సర్వేపై అవగాహన కార్యక్రమం

విశాలాంధ్ర - బ్రహ్మంగారిమఠం : మండలంలోని అన్ని గ్రామ పంచాయ తీలు గ్రామాల వారిగా స్వామిత్య నిర్వహించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ ఆదేశాలతో మండలంలో ఉన్న అన్ని గ్రామాల వారిగా స్వామి త్య గ్రామ పంచాయతీ కార్యదర్శులు రెవెన్యూ అధికారులు అసిస్టెంట్ ఇంజనీర్లు సచివాలయం సిబ్బందితో కలసి స్వామి త్య,పై అవగాహన కార్యక్రమాన్ని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మండల ఇన్చార్జి సర్వేయర్ జ్యోషి రాజ్ కలిసి సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి అధ్యక్షుని వహించారు. ఇన్చార్జి ఈవోపీఆర్డి గంపా వెంకట సుబ్బయ్య ఈ సమావేశం ఉద్దేశించి వారు మాట్లాడుతూ ప్రభుత్వాలు మండలంలో ఉన్న ప్రతి గ్రామ పంచాయతీలో గ్రామాల వారిగా భూ సర్వే గ్రామ సర్వే కార్యక్రమం ఉంటుందన్నారు. ఈ సర్వే ద్వారా గ్రామాలలో భూ సర్వే వివరాలు తో పాటు కుటుంబ వివరాలు కూడా ఉంటాయని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు వీఆర్వోలు, సర్వేలు సచివాలయం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

నేడు జిల్లా ఇన్చార్జి మంత్రి సవిత రాక

జిల్లాలో రెండ్రోజుల పర్యటన

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : జిల్లా ఇన్చార్జి మంత్రి, రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవిత కడపకు గురువారం రానున్నారు. జిల్లాలో గురు, శుక్రవారాల్లో రెండ్రోజుల పాటు ఆమె పర్యటించనున్నారు. ముందుగా, అనంతపురం నుంచి రోడ్డు మార్గాన గురువారం ఉదయం 11.30 గంటలకు పులివెందులలోని టీడీపీ కార్యాలయానికి ఇన్చార్జి మంత్రి సవిత చేరుకుంటారు. అక్కడ టీడీపీ నాయకులు, కార్యకర్తలతో సమావేశమవుతారు.. అనంతరం మధ్యాహ్నం 3 గంటలకు జమ్మలమడుగుకు చేరుకుంటారు. ఆగస్టు 1న జమ్మలమడుగులో సీఎం చంద్రబాబునాయుడు పర్యటన నిమిత్తం ఏర్పాట్లపై అధికారులతో ఇన్చార్జి మంత్రి సవిత సమీక్షించనున్నారు. అనంతరం జమ్మలమడుగులోని పలు కార్యక్రమాల్లో పాల్గొంటారు. రాత్రికి కడపలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ చేరుకుని బస చేస్తారు. మరుసటి రోజు శనివారం జమ్మలమడుగులో జరగబోయే సీఎం చంద్రబాబునాయుడు కార్యక్రమంలో ఇన్చార్జి మంత్రి సవిత పాల్గొనబోతున్నట్లు మంత్రి కార్యాలయంలో బుధవారం ఒక ప్రకటనలో తెలిపింది.

మిట్స్‌కు యెన్‌బిఏ అక్రిడిటేషన్

విశాలాంధ్ర-మదనపల్లె: మదనపల్లె సమీపంలోని మిట్స్ డీమ్డ్ యూనివర్సిటీలో గల బిటెక్, ఏంబిఏ, ఏంసిఏ కోర్సులకు నేషనల్ బోర్డ్ ఆఫ్ అక్రిడిటేషన్ (యెన్.బి.ఏ) ద్వార 3 సంవత్సరాల పాటు అక్రిడిటేషన్ లభించినట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ యువరాజ్ అన్నారు. ఈ అక్రిడిటేషన్ పొందడం అనేది విద్యా నైపుణ్యం, నాణ్యమైన విద్య, ఫలితాల ఆధారిత అభ్యాసానికి మా స్థిరమైన నిబద్ధతకు గుర్తింపు అని ఆయన అన్నారు. ఈ మైలురాయి పరిశ్రమ-సంబంధిత కార్యక్రమాలను అందించడంలో మరియు విద్యార్థుల ఉపాధిని పెంపొందించడంలో ఉపయోగపడతాయని అన్నారు. బిటెక్‌లోని కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్, సివిల్ ఇంజనీరింగ్, ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్, ఎలక్ట్రానిక్స్ మరియు కమ్యూనికేషన్ ఇంజనీరింగ్, మెకానికల్ ఇంజనీరింగ్, పోస్ట్ గ్రాడ్యుయేషన్‌లోని ఏంసిఏ, ఏంబిఏ ప్రోగ్రాంలకు ఈ అక్రిడిటేషన్ లభించినట్లు, 2028 జూన్ 30వరకు ఈ అక్రిడిటేషన్ ఉందని ఆయన అన్నారు. ఆధునిక పాఠ్యాంశాలు, మౌలిక సదుపాయాలు, నిరంతర నాణ్యత మెరుగుదలలో భాగంగా విద్యార్థులు నవీకరించబడిన సిలబస్‌లు, అర్హత కలిగిన అధ్యాపకులు, అధునాతన టెక్నాలజీతో ప్రయోగశాలల నుండి ప్రయోజనం పొందుతారు అని ఆయన అన్నారు.

ఇంత నిర్లక్ష్యమా! రోగాలురావా..

- అపరిశుభ్రంగా ఉన్న తాగునీటి ట్యాంక్

విశాలాంధ్ర-పెద్ద తిప్పసముద్రం: మండల కేంద్రమైన పెద్దతిప్ప సముద్రం పంచాయతీలో పలు సమస్యలు తిష్ట వేసి ఉన్నాయి. మండల కేంద్రానికి ప్రతిరోజు వివిధ సమస్యలపై మండల కేంద్రాలకు ప్రజలు వస్తుంటారు. ముఖ్యంగా గ్రామంలో పారిశుద్ధ్య చర్యలు చాలా అధ్వానంగా ఉన్నాయి. ప్రధాన మురికి కాలువల్లో చెత్త చెదారం తో నిండి దుర్వాసన వస్తున్నాయి. వీటిని శుభ్రం చేయకపోవడంతో చెత్త కుళ్ళి పలు కీటకాలకు ఆవాసాలుగా మారాయి. దోమలు అధికమవడంతో గ్రామస్తులు దోమకాటుతో జ్వరాల బారిన పడుతున్నారు. రాత్రి అయ్యిందంటే దోమలతో సహవాసం చేస్తున్నారు. పగటి వేళల్లోనే దోమ కాటుకు గురవుతున్నారు. వీటితోపాటు మూగ జీవాలు సైతం దోమ కాటుకు బలి అవుతున్నాయి. దీంతోపాటు రైతులు మూగజీవాల వద్ద సాయంత్రం అయిందంటే చెత్తాచెదారం వేప ఆకు వంటి వాటితో పొగ పెట్టి పాలు పితకాల్సిన పరిస్థితి ఏర్పడింది. దోమల నివారణకు పంచాయతీ అధికారులు ఎటువంటి చర్యలు తీసుకున్న దాఖలాలు లేవని గ్రామస్తుల ఆరోపిస్తున్నారు. ప్రజల నుండి పలు పన్నులు వసూలు చేస్తున్నారు తప్ప గ్రామస్తులకు సౌకర్యాలు అందించడంలో పంచాయతీ సిబ్బంది విఫలమయ్యారు. దోమల నివారణకు ఫాగింగ్, దోమలు ఉన్న ప్రదేశంలో చర్యలు చేపట్టాలని కోరిన ఎటువంటి చర్యలు చేపట్టడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలో ఎప్పుడో కరోనా విజృంభించిన సందర్భంలో దోమల నివారణకు పాగింగ్ చేశారు. మళ్లీ ఫాగింగ్ చేసిన సందర్భాలు లేవని తెలిపారు. దోమల నివారణకు ఎంతో ఖర్చు చేస్తున్నామని పంచాయతీ అధికారులు చెబుతున్న అవి కాగితాల్లో తప్ప క్షేత్రస్థాయిలో కాదు దోమల నివారణకు అధికారులు చిత్తశుద్ధితో కార్యాచరణ అమలు చేయక పోవడమే ఇందుకు నిదర్శనం. మురికి కాలువలు నీరు నిల్వ ఉండే ప్రాంతాల్లో లార్వాలు చనిపోయేందుకు మలాథియన్ రసాయనాలు చల్లడం లేదు. అసలే వర్షాకాలం సీజనల్ వ్యాధులకు గ్రామస్తులు గురవుతున్నారు. జ్వరాల బారిన పడి ఇంటి వద్ద ఉన్న వారిని ఆరోగ్యశాఖ వారు కూడా పట్టించుకోవడం లేదు. దీంతో గ్రామాల్లో

ఉన్న ఆర్ఎంపీ వైద్యులు చికిత్సలు తీసుకుంటున్నారు. జ్వరం వచ్చిందంటే ఆర్ఎంపి వైద్యం సొంతంగా మెడికల్ షాప్ లకు వెళ్లి మందులు కొని తెచ్చుకొని వేసుకుంటున్నారు. గ్రామంలో నేలపై సింథటిక్ ట్యాంకులను ఏర్పాటు చేసి వీటి ద్వారా గ్రామస్తులకు త్రాగునీరు అందిస్తున్నారు. గ్రామానికి నీటి శుద్ధి కేంద్రం దూరంగా ఉండటంతో గ్రామస్తులు ఈ సింథటిక్ ట్యాంకుల నుండి తాగడానికి వంటలకు ఉపయోగిస్తున్నారు. ఈ ట్యాంకులను శుభ్రం చేసిన సంఘటనలు లేవని ఈ ట్యాంకుల వద్ద పాచికట్టి అధ్వాన స్థితిలో ఉన్నాయి. గ్రామస్తులకు మరో దారి లేక ఈ నీటిని వాడుతున్నారు. దీంతో పలువురు డయేరియా టైఫాయిడ్ వంటి విష జ్వరాలకు గురవుతున్నారు. పాచికట్టి కనిపిస్తున్న వీటిని శుభ్రం చేయడంలో పంచాయతీ వారు నిర్లక్ష్యం వహిస్తున్నారు. ఈ ట్యాంకులకు పైన సరైన మూతలు కూడా లేకపోవడంతో చెత్తాచెదారం నిండి ఉన్నాయి. జిల్లా స్థాయి అధికారులైన స్పందించి గ్రామంలో మౌలిక వసతుల కల్పనకు, పారిశుద్ధ్య చర్యలు చేపట్టాల్సిన పరిస్థితి ఎంతైనా ఉందని గ్రామస్తుల కోరుతున్నారు.

రేషన్ కార్డ్ ఆధారంగా సంక్షేమ పథకాలు ఇవ్వాలి

విశాలాంధ్ర-పులివెందుల: రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా ఇవ్వబోయే అన్ని సంక్షేమ పథకాలకు రేషన్ కార్డ్‌ను ప్రామాణికంగా తీసుకొని మంజూరు చేయాలనీ బ్రాహ్మణ చైతన్య వేదిక రాష్ట్ర నాయకులు పివిఎస్‌వి ప్రసాదరావు సూగురు రఘునాథరావులు ఒక ప్రకటనలో కోరారు. ప్రస్తుతం సంక్షేమ పథకాలుకు సాధికారిక సర్వే ఆధారంగా లబ్ధిదారుల ఎంపిక జరుగుతున్నాదని దీనివలన ఎంతోమంది అర్హులు అవకాశం కోల్పోతున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వ పెద్దలు ఈ విషయంలో ఆలోచించి అర్హుల ఎంపికకు రేషన్ కార్డ్ ప్రామాణికం చేస్తూ ఉత్తర్వులు జారీ చేయాలనీ వారు కోరారు. ఇటువంటి సమస్యలపై ఈ నెల 24వ తేదీన కడపలో జరిగే బ్రాహ్మణ సమ్మేళనంలో చర్చ జరుపుతామని తెలిపారు.

ఎమ్మెల్యేకి బిటెక్ రవి పరామర్శ

విశాలాంధ్ర-పులివెందుల: ఇటీవల గుండెకు శస్త్ర చికిత్స చేయించుకుని స్వగ్రామం కామనూరులో విశ్రాంతి తీసుకుంటున్న ప్రొద్దుటూరు ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డిపి పులివెందుల టీడీపీ ఇంచార్జ్ మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి (బిటెక్ రవి) బుధవారం పరామర్శించారు. ఆయన ఆరోగ్య సమాచారాన్ని బిటెక్ రవి తెలుసుకున్నారు. వరదరాజులరెడ్డిని పరామర్శించిన వారిలో .లింగాల మండల టీడీపీ సీనియర్ నాయకుడు దేవిరెడ్డి సంజీవరెడ్డి తదితరులు ఉన్నారు.

రాకెట్ ప్రయోగాన్ని వీక్షించేందుకు బయలుదేరిన విద్యార్థులు

విశాలాంధ్ర-కడప: అంతరిక్ష విజ్ఞానంలో దూసుకు వెళ్తున్న ఇస్రో నేడు ప్రయోగించిన నిసార్ రాకెట్ ప్రయోగాన్ని కడప కేంద్రీయ విద్యార్థులు వీక్షించారు. కేంద్రీయ విద్యాలయ స్కూల్ చిల్డ్రెన్, పేరెంట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయగా.. విద్యార్థులు, వారి తల్లిదండ్రులు రాకెట్ లాంచింగ్ వీక్షణలో పాల్గొన్నారు. బుధవారం ఉదయం కడప కేవీ నుంచి బస్సుల్లో వారు బయలుదేరి శ్రీహరికోట చేరుకున్నారు. బస్సులను పేరెంట్స్ అసోసియేషన్‌తో పాటు పాఠశాల ప్రిన్సిపాల్ మునేష్ మీనా ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు సైన్స్ పట్ల జిజ్ఞాసను పెంచేందుకు ఇలాంటి పర్యటనలు చాలా దోహదపడతాయని అన్నారు. పేరెంట్స్ అసోసియేషన్ విద్యార్థుల కోసం ఇలాంటి కార్యక్రమాన్ని సంకల్పించడం శుభపరిణామని అన్నారు. విద్యార్థులు భవిష్యత్తులో సైన్స్ పట్ల మరింత శ్రద్ధతో మంచి విజ్ఞానాన్ని సంపాదించాలని సూచించారు. పేరెంట్స్ అసోసియేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ విద్యార్థుల్లో ఉత్సాహాన్ని నింపి..సైన్స్ పట్ల మక్కువ పెంచేందుకే తల్లిదండ్రుల సహకారంతో హాజరైనట్లు వివరించారు.

వరికుంటలో బాబు షూరిటీ మోసం గ్యారంటీ

విశాలాంధ్ర-అట్లూరు: మండలంలోని వరికుంట గ్రామపంచాయతీలో "బాబు షూరిటీ మోసం గ్యారంటీ" అనే నినాదంతో చంద్రబాబు మేనిఫెస్టోను రీకాల్ చేసే కార్యక్రమం వైఎస్సార్సీపీ నాయకుల ఆధ్వర్యంలో విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమం ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి, ఎమ్మెల్యే సుధమ్మ, రాష్ట్ర విద్యార్థి విభాగం ప్రధాన కార్యదర్శి దేవసాని ఆదిత్య రెడ్డి ఆదేశాల మేరకు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత చంద్రబాబు చేసిన మోసాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ మినరల్ డెవలప్మెంట్ డైరెక్టర్ బాల మునిరెడ్డి, స్టేట్ జాయింట్ సెక్రటరీ బోవిల్ల. చిన్న సురారెడ్డి, రెండ. మాధవ్ రెడ్డి, కువైట్ ఎన్నారై దున్నుతల. బాలకృష్ణ రెడ్డి, సింగర్ ఓబుల్ రెడ్డి, రమణయ్య, అట్లూరు సుబ్బారాయుడు, మాజీ డీలర్ కృష్ణా రెడ్డి, అగ్రహారం నరసారెడ్డి, వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు.

బేతయపల్లిలో పొలం పిలుస్తోంది

విశాలాంధ్ర-బద్వేలు: గోపవరం మండలంలోని బేతయపల్లిలో పొలం పిలుస్తోంది కార్యక్రమం ఎంఏఓ విజయ్‌కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంను బద్వేల్ సహాయ వ్యవసాయ సంచాలకులు వెంకటసుబ్బయ్య ఆకస్మికంగా తనిఖీ చేశారు. గ్రామ వ్యవసాయ అధికారి సుప్రియ వర్మీకాంపోస్ట్ గురించి వివరించారు అలాగే ఏడిఏ వివిధ పథకాల గురించి వివరించారు. మీకు ట్రాక్టర్ పనిముట్లు, పట్టలు, స్ప్రేయర్స్ కావాల్సిన వారు మీ రైతు సేవా కేంద్రంలలో పేర్లు నమోదు చేసుకుంటే వచ్చిన వెంటనే తెలియజేయడం జరుగుతుంది ఈ కార్యక్రమంలో ఏఈఓలు ఓబయ్య, విజయ్, సర్పంచ్ వెంకటేశ్వర్లు, రైతులు పాల్గొన్నారు.

సృజనాత్మక ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వం కృషి

- మేదర రవికుమార్

విశాలాంధ్ర-వేంపల్లి: మన సంస్కృతీ సంప్రదాయాలను నిలబెట్టుకోవడం మన నైతిక బాధ్యత. భారతీయుడిలా ఉండాలన్నదినా లక్ష్యం అని అన్న ఎన్టీఆర్ అన్నారని గిరిజన కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ మేదర రవికుమార్ పేర్కొ న్నారు. ఆయన మాట్లాడుతూ ఏపీలో సృజనా త్మక ఆర్థిక వృద్ధి కోసం క్రియేటర్ అకాడమీని స్థాపించడానికి రెండు ప్రధాన సంస్థలతో మంత్రి లోకేష్ సమక్షంలో ప్రభు త్వం అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. సింగపూర్ దేశాధ్యక్షుడు థర్మన్ షణ్ముగరత్నంతో సీఎం చంద్రబాబు భేటీ అయ్యారని రాష్ట్రానికి వివిధ రంగాల్లో సింగపూర్ నుంచి సహ కారం గురించి చర్చించారని ఈ భేటీకి మంత్రులు లోకేష్, నారాయణ, టీజీ భరత్ హాజర య్యారని రాష్ట్ర అభివృద్ధికి తమ పూర్తి సహకారం సింగపూర్, అందించేందుకు సిద్ధంగా ఉన్నట్లు ఆయన అన్నారు.

హామీల అమలులో ప్రభుత్వం విఫలం

- వైస్సార్సీపీ రాష్ట్ర అధికారప్రతినిధి ఆర్.రమేష్ కుమార్ రెడ్డి

విశాలాంధ్ర-గాలివీడు: రాష్ట్ర రాజకీయాల్లో నలభై ఏళ్ల అనుభవం ఉందని గొప్పలు చెప్పుకుంటున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హామీల అమలులో ఏమాత్రం అమలు చేయకుండా ఎప్పుడూ విఫలం అవుతూనే ఉన్నారని రాష్ట్ర వైస్సార్సీపీ అధికార ప్రతినిధి, హిందూపురం పార్లమెంట్ పరిశీలకుడు మాజీ ఎమ్మెల్యే ఆర్.రమేష్ కుమార్ రెడ్డి ప్రభుత్వ పనితీరును తప్పుబట్టారు. బుధవారం ఆయన అరవీడు గ్రామంలో ఓ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ బాబు షూరిటీ మోసం గ్యారెంటీ కార్యక్రమాన్ని రాష్ట్రంలో వైస్సార్సీపీ పార్టీ దిగ్విజయంగా సాగుతున్నదని తెలియజేశారు. గత వైస్సార్సీపీ ప్రభుత్వంలో పార్టీలకు అతీతంగా అర్హత ఉన్న ప్రతీ ఒక్కరికీ ఇంటివద్దకే సంక్షేమ పథకాలు అందించిన ఘనత జగనన్న ప్రభుత్వం దేనని గుర్తుకుచేశారు. 2019 ఎన్నికల హామీలను వంద శాతం అమలు చేసి ప్రజల గుండెల్లో సుస్థిర స్థానం సంపాదించిన ఘనత జగన్ కే దక్కిందన్నారు. గత ఎన్నికల్లో అనేక సూపర్ సిక్స్ హామీలనిచ్చి ప్రజలను మభ్యపెట్టి గ్రామాల్లో ప్రచారం చేసి ప్రజలను నమ్మించి ఓట్లు వేయించుకుని అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం తరువాత సూపర్ సిక్స్‌ను మరిచిపోయిందని తెలియజేశారు. రాష్ట్రంలో ఏ ప్రాంతంలో చూసినా జగనన్న విధానాలు హోరెత్తాయని, ఇందుకు నిదర్శనం తండ్రి రాజశేఖర్ రెడ్డి, తనయుడు జగన్ మోహన్ రెడ్డి పరిపాలనే కారణమన్నారు.

ఆంక్షలు విధించడం సమంజసం కాదు

మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి పర్యటనపై ఆంక్షలు విధిస్తూ కార్యకర్తలకు, నాయకులకు నోటీసులు అందించడం రాష్ట్ర ప్రభుత్వానికి సమంజసం కాదని ఆంధ్రప్రదేశ్‌లో ఎవరు ఎక్కడైనా తిరిగే స్వేచ్ఛ ఉందన్నారు. ప్రభుత్వాలు వస్తుంటాయి పోతుంటాయ గానీ ఉన్న ప్రభుత్వాలు కుట్రపూరిత పద్ధతులను మానుకోవాలని హితవు పలికారు. అనంతరం మండల రైతు సంఘం అధ్యక్షులు గడ్డం రెడ్డప్పరెడ్డిని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో వైస్సార్సీపీ పార్టీ కన్వీనర్ మిట్టపల్లి యదుభూషన్ రెడ్డి, మండల ఉపాధ్యక్షుడు రమేష రెడ్డి, వైస్సార్సీపీ సోసియల్ మీడియా జిల్లా కన్వీనర్ రెడ్డి కుమార్, వైస్సార్సీపీ నాయకులు మాదం భాస్కర్ రెడ్డి, వైస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ ఫలాలు

విశాలాంధ్ర-లక్కిరెడ్డిపల్లి: లక్కిరెడ్డిపల్లి మండలంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమానికి విచ్చేసిన మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డికి మండల టిడిపి నాయకులు కార్యకర్తలు గజమాలలు, బాణసంచాలతో ఘన స్వాగతం పలికారు.. తర్వాత డోర్ టు డోర్ కార్యక్రమంలో ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అభివృద్ధి గురించి ప్రజలకు తెలియజేశారు.

బీటీ రోడ్డుకు శంకుస్థాపన చేసిన మంత్రి

లక్కిరెడ్డిపల్లి మండలంలో సుపరిపాలనలో (4.1) తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా రెడ్డివారిపల్లి నుండి నందివాండ్లపల్లి వరకు రూ.75 లక్షల నిధులతో బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన రాష్ట్ర రవాణా యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డ తర్వాత మీడియాతో మాట్లాడుతూ రానున్న నాలుగు సంవత్సరాలలో నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసి, ప్రజలకు సంక్షేమ పథకాలు అందించి చూపిస్తామన్నారు. కార్యక్రమంలో టిడిపి మండల ఇన్చార్జ్ యనమల మదనమోహన్, మార్కెట్ చేర్మెన్ షఫీ నాయక్, మాజీ జడ్పిటిసి రెడ్డెయ్యయాదవ్, మాజీ ఏపీఐఐసీ చైర్మన్ చంద్రశేఖర్ రెడ్డి, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ కొండూరు వెంకట్రామరాజు, నాయకులు సంకారపు జయరాం, క్లాస్ వన్ కాంట్రాక్టర్ యాగంటి పాపయ్య, దేవానందరెడ్డి, లక్ష్మీరాజు, సిద్ధ వెంకట్రామిరెడ్డి, జనార్ధన్‌రెడ్డి, ధర్మరాజు, దండే శ్రీనివాసులు, మసూద్, అహ్మద్, సంజీవ రాజు, అచ్చిరాజు, సుదర్శన్‌బాబు, నాగరాజ తదితరులు పాల్గొన్నారు.

రచ్చబండ కార్యక్రమంలో మహిళలతో ముఖాముఖి

చింతకుంటవాండ్లపల్లిలో సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో భాగంగా గ్రామస్తులు, మహిళల ఏర్పాటుచేసిన రచ్చ బండ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ రానున్న నాలుగు సంవత్సరాలలో కూటమి ప్రభుత్వం అన్ని విధాల సంక్షేమ పథకాలు, అభివృద్ధి ఫలాలు పేదలకు అందిస్తుందని తెలిపారు.

ప్రమాణస్వీకారోత్సవ ఏర్పాట్లలో పిసిఎన్ బ్రదర్స్

విశాలాంధ్ర-రైల్వేకోడూరు: త్వరలో నియోజకవర్గ మార్కెట్ కమిటీ మహిళా చైర్మన్‌గా వగడాల వరలక్ష్మి చేపట్టే ప్రమాణస్వీకారోత్సవానికి ఏర్పాట్లలో పిసిఎన్ బ్రదర్స్ పగడాల చంద్రశేఖర్ వెంకటేష్ తలమునకలై ఉన్నారు. కనివిని ఎరుగని రీతిలో ప్రమాణస్వీకారోత్సవాన్ని నిర్వహించడానికి కృషి చేస్తున్నారు. ఆగష్టు మొదటి వారం లేదా రెండవ వారంలో ప్రమాణ స్వీకార కార్యక్రమం చేపట్టడానికి రంగం సిద్ధం చేస్తున్నారు. జనసేన పార్టీ సీనియర్ నాయకులు మంత్రి నాదెండ్ల మనోహర్‌ను అమరావతి సచివాలయంలో గౌరవ పూర్వకంగా కలసి ప్రమాణస్వీకారోత్సవానికి ఆహ్వానించారు. జనసేనపార్టీ రాష్ట్ర కార్యదర్శి తాతంశెట్టి నాగేంద్ర, రాయలసీమ జోన్ కన్వీనర్ జోగినేని మణి తదితరులతో పిసిఎన్ బ్రదర్స్ పగడాల చంద్రశేఖర్ వెంకటేష్ సమన్వయంతో వ్యవహరిస్తూ పెద్దల సూచనలు, సలహాలు పాటిస్తూ ముందుకు పోతున్నారు. జనసేనపార్టీకి చెందిన కూటమి ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ అరవ శ్రీధర్ ను ప్రత్యేకంగా ఆహ్వానించనున్నారు. మంత్రితో పాటు ముఖ్యమైన కూటమి నాయకులను కూడ ఆహ్వానించనున్నారు.

అనర్హులకు పింఛన్లపై ఫిర్యాదు చేస్తే గొడవకు దిగుతారా

విశాలాంధ్ర-సుండుపల్లె: జీరెడ్డివారిపల్లె పంచాయతీలో అనర్హులకు పింఛన్లు గత ప్రభుత్వ హయాంలో మంజూరు చేయించిన విషయంపై స్పందనలో జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేస్తే సంబంధిత అధికారులతో విచారణ జరిపి ఒకే కుటుంబంలో ముగ్గురికి పింఛన్లను తొలగించిన కారణంగా నాపై దాడికి పాల్పడినట్లు దాడికి పాల్పడిన వారిపై సిఐ వర్ప్రసాద్‌కు ఫిర్యాదు చేసినట్లు ఆంజనేయులు నాయుడు పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో బుధవారం పాత్రికేయుల సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రభుత్వ భూమి అన్యాక్రాంతం అవుతోందని ప్రభుత్వ అవసరాలకు ఉపయోగపడేలా చూడాలని ఫిర్యాదు చేయగా తహసీల్దార్ సర్వేలు వీఆర్వోలు పొందడంతో సర్వే నిర్వహిస్తుండగా తెలుగుదేశం పార్టీ కార్యకర్తపై దాడికి దిగడం సబబు కాదని తెలుగుదేశం పార్టీ మండల ఆర్గనైజింగ్ సెక్రటరీ శివరాంనాయుడు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైసిపి కోవర్టు రాజకీయాలు కోసమే చేస్తున్నారని, తెలుగుదేశం పార్టీలోకి వచ్చి భూదందాలు భూ ఆక్రమణలు చేసేందుకు మేడా బాబు అలియాస్ మేడా విజయ్ శేఖర్ రెడ్డి, వారి అనుచరులను ప్రోత్సహిస్తున్నారని గత ప్రభుత్వ హయాంలో పని చేసిన వారి అనుచరులను పెట్టుకొని 2019 నుండి2024 వరకు తెలుగుదేశం పార్టీ కోసం కష్టపడి పని చేసిన వారిపై బయట వ్యక్తులతో దాడులకు పాల్పడుతున్నారని, ఇప్పటికైనా పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు, జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు పార్టీ నుండి సస్పెండ్ చేయాలని విన్నవించుకున్నారు. నిజమైన కార్యకర్తలకు తీరని అన్యాయం జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల ఆర్గనైజర్ సెక్రటరీ శివరాం నాయుడు, మాజీ ఎంపీటీసీ మోహన్ బాబు నాయుడు, తెలుగు యువత పార్లమెంటు కార్యదర్శి ఆంజనేయులు నాయుడు, తెలుగు యువత అధికార ప్రతినిధి కిరణ్‌కుమార్ నాయుడు, జి రెడ్డి వారి పల్లి గ్రామ అధ్యక్షుడు ఎం రెడ్డయ్య నాయుడు, బూత్ కన్వీనర్ కే నాగరాజు నాయుడు, మండల తెలుగు యువత అధ్యక్షులు సురేష్ నాయుడు, జనార్ధన్, మస్తాన్ శెట్టి,తదితరులు పాల్గొన్నారు.

అపార్ట్‌మెంట్ భూమిపూజలో పాల్గొన్న ఎమ్మెల్యే వరద

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: పట్టణంలోని స్థానిక వైఎంఆర్ కాలనీ సాయిరాం అపార్ట్‌మెంట్స్ పక్కన కల్పతరు హైట్స్ అపార్ట్‌మెంట్స్ భూమిపూజ కార్యక్రమంలో ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి పాల్గొన్నారు. మాజీ ఎంపీపీ నంద్యాల రాఘవరెడ్డి, తెదేపా రాష్ట్ర కార్యదర్శి నంద్యాల కొండారెడ్డి, మాజీ జడ్పీటీసీ మహేశ్వర్ రెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ అన్నవరం రామ్మోహన్ రెడ్డి, జిల్లా ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు బద్వేలు శ్రీనివాసులు రెడ్డి, అన్నవరం సుదర్శన్ రెడ్డి, ధనియాల రాఘవరెడ్డి, నంద్యాల హరినాథ్ రెడ్డి పాల్గొన్నారు.

ఇన్సూరెన్స్ కార్యాలయాన్ని ప్రారంభించిన కొండారెడ్డి

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: పట్టణంలోని స్థానిక కొర్రపాడు రోడ్డులోని ఆదిత్యా రామ్ షాపింగ్ కాంప్లెక్స్ నందు దక్షు డీప్ లోన్స్ ఇన్సూరెన్స్ కార్యాలయాన్ని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి నంద్యాల కొండారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు కొండారెడ్డిని శాలువాతో ఘనంగా సన్మానించారు. నేలటూరు సర్పంచ్ పొలిమేర రవీంద్రా రెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ మారుతీ ప్రసాద్‌రెడ్డి, గురివిరెడ్డి, శేఖర్ రెడ్డి, చీమల రాజశేఖర్ రెడ్డి, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

పెయింటర్స్ యూనియన్ సమావేశం

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: ప్రొద్దుటూరు పెయింటర్స్ యూనియన్ నాలుగో సమావేశం సీనియర్ మేస్త్రీలు నాగేంద్ర, సాంబయ్యల అధ్యక్షతన బుధవారం నాడు జరిగింది. ఈ సందర్భంగా మేస్త్రి వెంకటకృష్ణ మాట్లాడుతూ ప్రొద్దుటూరు పెయింటర్స్ యూనియన్ ఆగస్టు 8వ తేదీన బుధవారం కార్యవర్గాన్ని ఎంచుకోవాలని నిర్ణయించడం జరిగిందన్నారు. మేస్త్రీ మత్తయ్య మాట్లాడుతూ ఇందులో పాల్గొన్న మేస్త్రీలు అందరికి ధన్యవాదాలు తెలుపుతూ సోమవారం నాడు కార్యవర్గాన్ని నిర్ణయించుకోవటానికి పట్టణంలో ఉన్న పెయింటర్ మేస్త్రీలు అందరూ తప్పకుండా పాల్గొనాలని తెలిపారు. అదేవిధంగా ఈ సమావేశంలో పూసల యేసోబు ప్రొద్దుటూరు భవన నిర్మాణ కార్మికుల అందరి తరుపున పోస్ట్ కార్డులను రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రులకు ఆంధ్రప్రదేశ్ భవన నిర్మాణ కార్మిక సంఘం ఏఐటీయూసీ రాష్ట్ర కాల్ మేరకు రాష్ట్ర వ్యాప్తంగా భవన నిర్మాణ కార్మిక వెల్ఫేర్ బోర్డును ప్రారంభించాలని అన్నారు. అదేవిధంగా కార్మిక సమస్యలు పరిష్కరించాలని 46వేల క్లైములను నెరవేర్చాలని వెల్ఫేర్ బోర్డుల నందు తగిన సిబ్బందిని నియమించాలని కార్మికులకు 50ఏళ్ల నిండిన వారికి పింఛన్ కూడ ఇవ్వాలని కార్మికుల పిల్లలకు స్కాలర్‌షిప్‌లను ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇకపోతే ఎన్నికల సమయంలో ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ వెల్ఫేర్ బోర్డును ప్రారంభిస్తామని ఇచ్చిన హామీ ప్రకారం ఈ మేరకు భవన నిర్మాణ సంక్షేమ బోర్డును పున: ప్రారంభించాలని దాదాపు 300పోస్ట్ కార్డుల ద్వారా విజ్ఞప్తి చేస్తూ పోస్టు కార్డులను రిలీజ్ చేశారు. ఈ సమావేశంలో ప్రసాదరావు, సాంబ, కుండా దాసు, మహబూబ్ బాషా, గద్దం రవి, శ్యాం కుమార్, బాషా తదితరులు పాల్గొన్నారు.

రాచమల్లును కలిసిన చెన్నమరాజుపల్లె నూతన మెంబర్లు

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్‌మోహన్ రెడ్డి ఆదేశానుసారం చెన్నమరాజు పల్లె గ్రామ పంచాయతీకి సంబంధించిన బాగ్దాద్ షరీఫ్‌ను నూతన మైనారిటీ కమిటి ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా, బీసీ సెల్ కార్యదర్శిగా నశ్యం రవిశంకర్‌ను, మండల బీసీ సెల్ జనరల్ సెక్రటరీగా నశ్యం భాస్కర్‌ను, మండల పార్టీ సెక్రటరీగా పేరం శాంతిలక్ష్మిని, ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా ఒంగిలి ఓబుళమ్మను, మహిళా విభాగం కమిటీ సెక్రటరీగా మేడం అజరయ్య, సోషల్ మీడియా వింగ్ కమిటి ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా నియమించారు. ఈ సందర్భంగా వారు మాజీ ఎమ్మెల్యే, వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్లును కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మున్సిపల్ వైస్‌చైర్మన్ బంగారు రెడ్డికి, మండల కన్వీనర్ మార్తల ఓబుల్‌రెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు.

ప్రజా సమస్యలపై చిత్తశుద్ధి లేదు

- సభలో పలువురు కౌన్సిలర్లు

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: ప్రజా సమస్యలపై అధికారులలో చిత్తశుద్ధి లేదని కౌన్సిలర్లు రాచమల్లు రమాదేవి, గరిశపాటి లక్ష్మీదేవిలు పేర్కొన్నారు. మున్సిపల్ అత్యవసర సమావేశం చైర్‌పర్సన్ భీమునిపల్లె లక్ష్మీదేవి అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సమావేశంలో కౌన్సిలర్ రాచమల్లు రమాదేవి మాట్లాడుతూ ప్రొద్దుటూరులో పారిశుద్ధ్యం అధ్వాన్నంగా ఉన్నదని, ఎక్కడ పడితే అక్కడ చెత్తా చెదారాలు పేరుకుపోయాయన్నారు. అలాగే దోమల బెడద ఎక్కువై ప్రజలు అనారోగ్యానికి గురి అవుతున్నా దోమల నివారించేందుకు చర్యలు చేపట్టక పోవడం శోచనీయం అన్నారు. గత ప్రభుత్వంలో ఇంటింటి కసువు సేకరణ చేపట్టడం మూలంగా అన్ని వార్డులలో పారిశుద్ధ్యం మెరుగుగా ఉండేదని ఈ ప్రభుత్వ హయాంలో పారిశుద్ధ్యం, ప్రజల ఆరోగ్యం పట్ల శ్రద్ధ లేదని, వెంటనే పారిశుధ్యాన్ని మెరుగుపరిచి దోమల నివారణకు చర్యలు తీసుకోవాలని సభలో సూచించారు. వైస్ చైర్మెన్ బంగారు రెడ్డి మాట్లాడుతూ గత 6నెలలుగా ప్రధాన కాలువల్లో చెత్తా చెదారాలు తొలగించకపోవడంతో విపరీతంగా దోమలు పెరిగాయని, ప్రజల నుండి పన్నులు రాబట్టడమే కాదు ప్రజా ఆరోగ్యం పట్ల కూడ శ్రద్ధ తీసుకోవాల్సిన బాధ్యత మన అందరిపై ఉందన్నారు. అలాగే బిల్లులు చెల్లించకపోవడంతో కాంట్రాక్టర్లు ఎవరు పనులు చేయడానికి ముందుకు రావడం లేదని త్వరగా బిల్లులు చెల్లించాలని సూచించారు. కౌన్సిలర్ ఇర్ఫాన్ బాష మాట్లాడుతూ ప్రజలు సమస్యలను తన దృష్టికి తీసుకొస్తున్న సమస్యలను పరిష్కరించడంలో ఎందుకు నిర్లక్ష్యం వహిస్తున్నారని అధికారులపై మండిపడ్డారు. అనంతరం అజెండాలోని అన్ని అంశాలను ఏకగ్రీవంగా ఆమోదించారు.

మంత్రి సవితను కలిసిన నల్లబోతుల నాగరాజు

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: కడప జిల్లా ఇంచార్జ్ మంత్రి సవితను రాష్ట్ర వాల్మీకి బోయ కార్పొరేషన్ డైరెక్టర్ నల్లబోతుల నాగరాజు కలిశారు. ఈ సందర్భంగా ఆమెను శాలువాతో సన్మానించి వినతిపత్రాన్ని అందజేశారు. ప్రొద్దుటూరులో బీసీల జనాభా అత్యధికంగా ఉన్నారని బీసీల సంక్షేమం, అభివృద్ధి కొరకు ఇక్కడ బీసీ భవనాన్ని ఏర్పాటుచేయాలని చాలా సంవత్సరాలుగా డిమాండ్ చేస్తున్నామని, బీసీలకు న్యాయం చేయడం కోసం ఇక్కడ బీసీ భవనంకు ప్రభుత్వం స్థలం కేటాయించి నిర్మాణ చేపట్టాలని కోరారు. అలాగే బీసీ జనాభా దమాషా ప్రకారం బీసీ రిజర్వేషన్లను 50శాతం పైగా పెంచాలని మంత్రిని విన్నవించారు. అంతేకాకుండా ప్రొద్దుటూరులో బీసీలకు రాజకీయంగా ఉన్నత పదవులను కల్పించాలని కోరారు. ఇందుకు మంత్రి ఈ విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. బీసీ ప్రజాచైతన్య సమైక్య అధ్యక్షులు బొర్రా రామాంజనేయులు,

పెన్నానగర్ సుధాకర్ పాల్గొన్నారు.

గ్రామీణ పారిశుధ్యమే ప్రధాన లక్ష్యం:ఎంపిడివో

విశాలాంధ్ర-వెదురుకుప్పం: గ్రామీణ పారిశుధ్యమే ప్రధాన లక్ష్యంగా పంచాయతీ సిబ్బంది చర్యలు తీసుకో వాలని ఎంపిడిఓ పురుషోత్తం అన్నారు .బుధవారం మం డలం లోని బొమ్మయ్యపల్లి గ్రామ పంచాయితీలోని దేవలంపేట పరిధిలో జరుగుతున్న ఇంటింటికీ చెత్త సేకరణ కార్యక్రమంను తనిఖీ చేసారు. ఈక్రమంలో ఐవిఆర్ఎస్ కార్యక్రమం గురించి గ్రామస్థులకు అవగాహన కల్పించారు. దేవలంపేట లో జరుగుతున్న ఓహెచ్ఎస్ఆర్ ట్యాంక్ క్లీనింగ్, క్లోరినేషన్, ఎస్ డబ్ల్యుపిసి పనితీరు, వర్మి కంపోస్ట్ తయారీ, ఉపాధి హామీ పనులను తనిఖీ చేసి, గ్రామస్థులతోను, ఉపాధి హామీ శ్రామికులతో మాట్లాడారు గాండ్ల వీధిలో డ్రైనేజీ సమస్యని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సునీత, ప్రజాప్రతినిధులు, డిజిటల్ అసిస్టెంట్ విద్యాసాగర్, సచివాలయ సిబ్బంధి, ఫీల్డ్ అసిస్టెంట్, ఉపాధి హామీ శ్రామికులు, హరిత రాయబారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రధానోపాధ్యాయుడికి ఘన సన్మానం

విశాలాంధ్ర - పాకాల : పాకాల మండలం గాదంకి పంచాయతీ గాదంకి ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడుగా పనిచేస్తూ బుధ వారం పదవి విరమణ పొందిన వెంకటనారాయణ దంపతులను స్థానిక గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. ప్రధానోపాధ్యాయుడుగా పదవీ విరమణ పొందిన సి.వెంకట నారాయణ చౌదరి దంపతులను టిడిపి నేత ఇరుగు గురుమూర్తి, ఉపాధ్యాయులు కలిసి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశానికి మంచి పౌరులను అందించేది కేవలం ఉపాధ్యాయుడే నని,ఉపాధ్యాయ వృత్తి ఎంతో ఉన్నతమైనదని పేర్కొన్నారు.ప్రధానోపాధ్యాయుడి చేసిన సేవలను,పాఠశాల అభివృద్ధికి,విద్యార్థుల ఎదుగుదలకు ఎంతో కృషి చేసారని కొనియాడారు. వారికి జ్ఞాపికలు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ప్రభావతి,రామకృష్ణ, గౌరీ,హసీనా బేగం,రామకృష్ణ, కల్పన,వాసు, విద్యార్థులు, తల్లిదండ్రులు, పాల్గొన్నారు.

ధ్వజస్తంభ పూజకు ఎమ్మెల్యేను ఆహ్వానించిన అర్చకులు

విశాలాంధ్ర - పలమనేరు : పలమనేరు శ్రీ కాశీ విశ్వేశ్వర ఆలయ ధ్వజస్తంభ పూజకు విచ్చేయాలని ఆలయ అర్చకులు స్థానిక శాసన సభ్యులు అమరనాథ రెడ్డిని ఆహ్వానిం చారు. పలమనేరులోని ఎమ్మెల్యే కార్యాలయంలో బుధవారం ఆయన్ను కలసి ఆలయ మర్యాదలతో సన్మానించి ఆహ్వానించారు. వచ్చే నెల 7 న ధ్వజస్తంభానికి ఎంపిక చేసిన 60 అడుగుల టేకుమాను పట్టణానికి తీసుకురావడం జరుగుతుందని ఈ సందర్భంగా శాస్త్రోక్తంగా పూజా కార్యక్రమం చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ పూజా కార్యక్రమా నికి తప్పకుండా విచ్చేయాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన్ను ఆశీర్వదించి తీర్థ ప్రసాదాలను వారు అందించారు.

ఎమ్మెల్యేను సన్మానించిన సింగిల్ విండో చైర్మన్

విశాలాంధ్ర - గంగవరం : పలమనేరు శాసన సభ్యులు అమరనాథ రెడ్డిని గంగవరం మండల సింగిల్ విండో కార్యవర్గ సభ్యులు బుధవారం కలసి సన్మానించారు. గంగవరం మండల సింగిల్ విండో చైర్మన్ గా నియమితులైన ప్రసాద్ నాయుడు మరియు డైరెక్టర్ లు పత్తికొండ హరిబాబు, శివరామిరెడ్డి లు స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆయన్ను కలసి సన్మానించారు. తమపై నమ్మకంతో సింగిల్ విండో పదవులు ఇచ్చినందుకు ఆయనకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గంగవరం మండల నాయకులు విష్ణు వర్ధన్ రెడ్డి, సోమశేఖర్ గౌడ్, ప్రతాప్ రెడ్డి, రామ్మోహన్ నాయుడు, మురళీ,ఆనంద్, గిరిధర్ గోపాల్, యుగంధర్, బాలాజీ, తదితరులు ఉన్నారు.

లక్ష్మీభారతికి సంతాపం తెలిపిన ఎమ్మెల్యే బొజ్జల

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి: చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని తల్లి లక్ష్మీభారతి ఇటీవల మరణించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో బుధవారం వారి స్వగృహంలో సంతాప సభ నిర్వహించారు. శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి హాజరై ఆమె చిత్రపటానికిపుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించారు. కుటుంబసభ్యులను పరామర్శించారు.

కూటమి ప్రభుత్వంతోనే సుపరిపాలన: : బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: కూటమి ప్రభుత్వంతోనే సుపరిపాలన సాధ్యమని శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి చెప్పారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలోభాగంగా బుధవారం ఆయన పురపాలక సంఘం పరిధిలోని వీఎంపల్లిలో పర్యటించారు. మొదట వీఎంపల్లెలో గ్రీన్ ప్యానెల్ పరిశ్రమ వారి సహకారంతో ఏర్పాటు చేసిన ఆర్వో ప్లాంటును ప్రారంభించారు. వీఎం పల్లి వాసులకు పరిశుభ్రమైన తాగునీరు అందివ్వాలనే ఆశయంతో ఈ ప్లాంటు ఏర్పాటు చేయించామని ఈ సందర్భంగా ఆయన చెప్పారు. ఈ అవకాశం స్థానికులు వినియోగించుకోవాలని ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి సూచించారు. అనంతరం ఇంటింటికీ వెళ్లి కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో చేసిన అభివృద్ధి, అమలు చేసిన సంక్షేమ పథకాలు గురించి వివరించారు. ఎన్నికల హామీ మేరకు సూపర్ సిక్స్ పథకాలు అర్హులకు ఇస్తున్నామన్నారు. ఇప్పటికే తల్లికి వందనం, ఉచిత గ్యాస్, పింఛను పెంపు అమలు చేశామని... వచ్చే నెల 2వ తేదీన అన్నదాత సుఖీభవ, 15న మహిళలకు ఉచిత బస్సు పథకం అమలు చేస్తామన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అధ్వానంగా ఉన్నప్పటికీ.. ఎన్నికల హామీ మేరకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అమలు చేస్తున్నారన్నారు. ప్రజలు ఈ అవకాశం వినియోగించుకోవాలని బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి కోరుకున్నారు. కార్యక్రమంలో టీడీపీ పట్టణ అధ్యక్షులు విజయకుమార్, కాసరం రమేష్, పేట బాలాజీ రెడ్డి, కోబకు లక్ష్మణ్, కూలీ సన్నీ తదితరులు పాల్గొన్నారు.

కేబీఆర్‌పురం గంగమ్మ జాతరలో రోజా

విశాలాంధ్ర - పుత్తూరు :పుత్తూరు రూరల్ మండలం కేబీఆర్‌పురం గ్రామంలో ఘనంగా నిర్వహించిన శ్రీశ్రీశ్రీ గంగమ్మ తల్లి జాతర మహోత్సవంలో ఈరోజు మాజీ మంత్రి ఆర్.కే రోజా ప్రత్యేకంగా పాల్గొన్నారు. జాతర సందర్భంగా గంగమ్మ తల్లికి భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించి దర్శించుకున్నారు. గ్రామ ప్రజలు, వైఎస్సార్సీపీ నాయకులు అన్నా లోకనాథం గజమాలతో ఘన స్వాగతం పలికారు. ఊరి ప్రవేశం దగ్గర నుంచి బైక్ ర్యాలీతో ఊరేగింపుగా ఆమెను ఆహ్వానించారు. అనంతరం ఆర్కే రోజా గ్రామ ప్రజలతో మమేకమై, విందు భోజనంలో పాల్గొని వారి ఆనందాన్ని పంచుకున్నారు. ఈ వేడుకలో పుత్తూరు మండల వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొని జాతర మహోత్సవాన్ని విజయవంతం చేశారు.

వల్లిపేడు లో పౌరహక్కుల దినోత్సవం

విశాలాంధ్ర-చిల్లకూరు : మండలపరిధిలోని వల్లిపేడు గ్రామంలో బుధవారం, తాహాశీల్దారు శ్రీనివాసులు ముఖ్య అతిధిగా పౌర హక్కుల దినోత్సవం నిర్వహించారు. పౌరులకు ఉండే హక్కులు మరియు భాధ్యతలగురించి అవగాహన కల్పించారు. ఆర్ఐ పూర్ణ చంద్ర, విఆర్ వో బాబి తదితరులు పాల్గొన్నారు.

ముక్కంటి హుండీ ఆదాయం రూ.2.68కోట్లు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వరస్వామి ఆలయ హుండీ ఆదాయం రూ.2,68,87,640లు వచ్చింది. ఆలయ కార్యనిర్వహణాధికారి టి.బాపిరెడ్డి పర్యవేక్షణలో బుధవారం హుండీ ఆదాయం లెక్కించారు. ప్రధాన హుండీలతో పాటు పరివార దేవతల వద్ద ఉన్న హుండీల ద్వారా పై ఆదాయంతో పాటు 97.3గ్రాముల బంగారం, 882.250కిలోల వెండి, 235 నోట్ల విదేశీ కరెన్సీ వచ్చింది. ఈ ఆదాయం గత నెల 20వ తేదీ నుంచి 40రోజుల వ్యవధిలో వచ్చినట్లు ఆలయ అధికారులు తెలిపారు.

తాహాశీల్దారు ఆధ్వర్యంలో మొక్కలపెంపకం

విశాలాంధ్ర-చిల్లకూరు: మండల తాహాశీల్దారు శ్రీనివాసులు ఆధ్వర్యంలో బుధవారం, తహశీల్దార్ ఆవరణలో పచ్చదనం పెంపొందించి ఆహ్లాదకరమైన వాతావరణం నెలకొల్పేందుకు పలు రకాల మొక్కలు నాటే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. మొక్కుబడి చర్యలు కాకుండా ప్రత్యేక శ్రద్ధ తో లోతైన గుంటలు , వాటిలో ఎరువులు , సంరక్షణకు ట్రీ గార్డులు ను తెప్పించిన తర్వాత ప్రజాప్రతినిధుల సహకారం , సిబ్బంది మద్దతు తో భవిష్యత్తు తరాలకు ఉపయోగపడే మంచి ఉద్దేశ్యంతో , ఉన్నతమైన ఆశయం తో చేపట్టారు. టీడీపీ నాయకులు కోట సతీష్ యాదవ్, మాజీ యంపిటిసి అన్నం మునిశేఖర్ గౌడ్ తదితరులు మొక్కలు నాటారు.

మండలానికి మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి

విశాలాంధ్ర - బైరెడ్డిపల్లి : బైరెడ్డిపల్లి మండలంలో గడపగడపకు సుపరిపాలన కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ రోడ్లు భవనాల శాఖ మంత్రి జనార్దన్ రెడ్డి రానున్నట్లు పలమనేరు నియోజకవర్గ శాసనసభ్యులు ఎన్ అమర్నాథ్ రెడ్డి గారు పత్రికా ముఖంగా తెలియజేశారు. ఈ కార్యక్రమం గురువారం మధ్యాహ్నం మూడు గంటలకు ప్రారంభమ వుతుందని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. మండలంలోని ప్రతి గడపకు వెళ్లి కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాల గురించి నియోజకవర్గ శాసనసభ్యులు అమర్నాథ్ రెడ్డి మరియు బీసీ జనార్దన్ రెడ్డి ప్రజలకు వివరించనున్నట్లు తెలుస్తున్నది ఈ సందర్భంగా మండల నాయకులు కిషోర్ గౌడ్ ఆధ్వర్యంలో నాయకులు కార్యకర్తలు సన్నద్ధమవు తున్నట్లు తెలుస్తుంది. ఇప్పటికే మండల కేంద్రంలో బ్యానర్లు కటౌట్లు తయారీలో నాయకులు నిమగ్నమై ఉన్నారు గురువారము మండల కేంద్రంలో సందడి ఎక్కువగా ఉంటుందని తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు బాహటంగా తెలియ జేస్తున్నారు.

మహిళ అనుమానస్పద మృతి

విశాలాంధ్ర - గూడూరు : గూడూరు రూరల్ పరిధిలోని ఇందిరమ్మ కాలనీ 5 వ వీధి వద్ద మహిళ అనుమానస్పద స్థితి లో మృతి చెందిన సంఘటన మంగళ వారం రాత్రి చోటు చేసుకుంది. గూడూరురూరల్ ఎస్. ఐ .మనోజ్ కుమార్ కథనం మేరకు మృతురాలు గూడూరు పట్టణంలోని నలజాలమ్మ వీధిలో నివాసం ఉంటున్న షేక్ . సాహేరా భాను (33) గా గుర్తించామన్నారు. ఇందిరమ్మ కాలనీ 5 వ వీధి నందు మహిళ చనిపోయిందని స్థానికులు సమాచారం ఇచ్చారు అన్నారు. మృత దేహం పై ఎటువంటి గాయాలు లేవన్నారు. మృతదేహాన్ని గూడూరు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి లోని మార్చురీకి తరలించడం జరిగిందన్నారు. అనంతరం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

నియోజకవర్గ అభివృద్ధికి సహకరించండి

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి నియోజకవర్గ అభివృద్ధికి సహకరించాలని కలెక్టర్ వెంకటేశ్వర్లు ఎమ్మెల్యే బొజ్జలసుధీర్ రెడ్డి కోరారు. బుధవారం కలెక్టరేట్ కార్యాల యంలో కలెక్టర్ వెంకటేశ్వర్లు ఆయన మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులపై చర్చించారు. నిధులు మంజూరు చేయాలని కోరారు. అదే విధంగా రాబోయే వర్షాకాలంలో ముందస్తుగా తీసుకోవాల్సిన చర్యలు.గురించి చర్చించారు.

ఉద్యాన రైతులకు అందుబాటులో చీని, నిమ్మ మొక్కలు

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : ఉద్యాన పంటలు సాగు చేసే రైతులకు రాఘవరాజుపురం గ్రామపంచాయితీ పరిధిలోని ప్రభుత్వ నర్సరీ ఎపి మోడల్ నర్సరీ నందు నాణ్యమైన చీని, నిమ్మ మొక్కలు అందుబాటులో ఉన్నాయని హార్టికల్చర్ ఫామ్ ఉద్యానశాఖ అధికారి బి లోకేష్ పేర్కొన్నారు. ఉద్యాన పంటలు సాగు చేసే రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ మద్య కాలంలో చీని, నిమ్మ తోటలలో ఛీడ ఫీడలు ఉధృతి పెరగడం వలన చీని నిమ్మ తోటల సాగు విస్తీర్ణం తగ్గడంతో దీనిని దృష్టిలో ఉంచుకుని చీడ పీడలకు తట్టుకునే నాణ్యమైన మొక్కలను సిద్దం చేశామన్నారు. చీని, నిమ్మ మొక్కల ఎంపికలో రైతులు జాగ్రత్త వహించాలన్నారు. చీనిలో అయితే రంగపూర్ మీద అంటు కట్టిన రెండు నుండి రెండన్నర అడుగుల ఎత్తు కలిగి నాలుగైదు ఆరోగ్య కరమైన కొమ్మ నుండి రెండున్నర నుండి మూడన్నర సెంటి మీటర్ల మందం కలిగిన మొక్కలు చీడపీడలకు తట్టుకుని అధిక దిగుబడులు ఇస్తాయన్నారు. నిమ్మ రకంలో బాలాజీ మరియు పెట్లూరు నిమ్మ రకాలు చీడపీడలను తట్టుకుని అధిక దిగుబడులు ఇస్తాయన్నారు. ప్రభుత్వ ఎపి మోడల్ నర్సరీ నందు రంగపూర్ మొలకలపై కట్టిన చీని అంట్లు 80,000, పెట్లూరు నిమ్మ మొక్కలు 15,000 మొక్కలు అందుబాటులో ఉన్నాయన్నారు. చీని మొక్క ధర 55 రూపాయలు,నిమ్మ మొక్క ధర 25 రూపాయలు చొప్పున ఇస్తామన్నారు. ఉపాధి హామీ రైతులకు అయితే మొక్కలను ఉచితంగా అందిస్తామన్నారు. చీని, నిమ్మ మొక్కలు 30 సంవత్సరాల పాటు దిగుబడులు ఇస్తాయన్నారు. చీని, నిమ్మ మొక్కలు అవసరమైన ఉద్యాన రైతుల ఉద్యానశాఖ అధికారులను సంప్రదించాలన్నారు.

నగరపాలక సంస్థలో అవినీతిని పట్టించుకోని కమిషనర్

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప నగరపాలక సంస్థలో పెద్ద ఎత్తున అవినీతి జరుగుతున్న కమిషనర్ చూసి చూడనట్లు ఉన్నారని కమిషనర్ క్యాంప్ కార్యాలయంలో పేకాట ఆడుతున్నా, పట్టించుకోడనీ వైసిపి కార్పొరేటర్లు అన్నారు. ఈ మేరకు మాజీ ఉప ముఖ్యమంత్రి అంజాద్ భాష కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రజల సమస్యలను గాలికి వదిలేశారు..చెత్త పన్ను అక్రమ వసూళ్లలో వాటాల్లో తేడా రావడంతో పేకాట ఫోటోలు బయట పడ్డాయన్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ కార్పొరేటర్ల పై కక్ష్య సాధింపు తప్ప అవినీతిపై దృష్టి పెట్టారా. అని ప్రశ్నించారు. 14 నెలల్లో అక్రమంగా చెత్త పన్ను వసూలు చేశారు. నకిలీ రసీదులతో దాదాపు 8 కోట్ల రూపాయల అవినీతి జరిగినట్లు తెలుస్తోందన్నారు. ఈ 8 కోట్ల రూపాయలు ఎవరికి చేరింది.. వీరి వెనుక ఎవరు ఉన్నారో తేలాలన్నారు. ఒకరిద్దరి పై చర్యలు తీసుకుంటే సరిపోదు.. దీనిపై సమగ్ర విచారణ చేపట్టాలన్నారు. కమిషనర్ వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేసి అక్రమాలు బయటకు తీయాలన్నారు. మీ తప్పు లేనప్పుడు ఎందుకు వారిని వెనుక వేసుకుని వస్తున్నారన్నారు. అక్రమ వసూలు చేసిన వారిపై క్రిమినల్ కేసులు పెట్టాలి. అసలైన వారిని బయట పెట్టకుండా కింది స్థాయి వారిని బలి చేశారన్నారు. లేకుంటే వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరపున పోరాటానికి సిద్ధం అని తెలిపారు. ఈ సమావేశంలో నాయకులు మల్లికార్జున, రామకృష్ణారెడ్డి, బసవరాజ్, షఫీ, షంషీర్, ఆలీ అక్బర్, ఐస్ క్రీమ్ రవి, తదితరులు పాల్గొన్నారు.

ముచ్చటగా మూడోసారి స్టీల్ ప్లాంట్ శంకుస్థాపన



విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : కడప జిల్లాలోని జమ్మల మడుగు నియోజకవర్గం పరిధిలోగల ముచ్చటగా మూడోసారి స్టీల్ ప్లాంట్ శంకుస్థాపన చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ కడప జిల్లా అధ్యక్షురాలు ఎన్.డి విజయ జ్యోతి అన్నారు. ఆమె మీడియాతో మాట్లాడుతూ జమ్మలమడుగు నియోజకవర్గంలో గత టిడిపి ప్రభుత్వంలో శంకుస్థాపన స్టీల్ ప్లాంట్ కోసం చేశారు తర్వాత పోయిన గవర్నమెంట్ వైఎస్ఆర్సిపి ప్రభుత్వంలో జగన్మోహన్ రెడ్డి శంకుస్థాపన చేశారు మళ్లీ 2025 లో శంకుస్థాపన చేస్తున్నారని ఇప్పుడైనా శంకుస్థాపన చేస్తున్న స్టీల్ ప్లాంట్ను మాటపై నిలబడి పూర్తి చేసి కడప జిల్లాలోని జమ్మలమడుగు నియోజక వర్గం ప్రజలకు నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించి ఉద్యోగాలు కల్పించి శంకుస్థాపన కార్యక్రమం నాటకం కాదు ఇప్పుడు కచ్చితంగా స్టీల్ ప్లాంట్ ను పూర్తి చేసి చూపిస్తామని కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అంటున్నారు. ఈ మాటను నిలబెట్టుకోవాలని ఆమె డిమాండ్ చేశారు.

కూటమి ప్రభుత్వంపై పోరాటాలకు సిద్ధం కండి

మాజీ డిప్యూటీ సీఎం, పీఏసీ సభ్యులు ఎస్.బి. అంజాద్ భాష

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కూటమి ప్రభుత్వం ప్రజా వ్యతిరేకాలకు ప్రజల పక్షాన పోరాటం చేసేందుకు సిద్ధంగా ఉండాలని మాజీ ఉప ముఖ్యమంత్రి ఎస్బి అంజాద్ భాష అన్నారు బుధవారం ఆయన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ప్రజలకు చేస్తున్న మోసాలపై చర్చించామన్నారు.ప్రజా సమస్యల పరిష్కారానికి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరపున పోరాటాలు చేయడానికి సిద్ధంగా ఉండాలన్నారు. గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు వైఎస్ఆర్సీపీ బలోపేతానికి కృషి చేయాలని మా నాయకుడు జగన్మోహన్ రెడ్డి ఆదేశించారని తెలిపారు. బాబు ష్యూరిటీ మోసం గ్యారెంటీ కార్యక్ర మాన్ని మరింత విస్తృతం చేసి ప్రభుత్వం చేస్తున్న వ్యతిరేకాలను ప్రజల్లోకి తీసుకెళ్తామని తెలిపారు. కూటమి ప్రభుత్వం చేస్తున్న అరాచ కాలను బయటపెడుతున్న కార్యకర్తలపై అక్రమ కేసులు బనాయించిన వారి భరతం పడతామన్నారు. మా నాయకుడు వైఎస్ జగన్ పర్యటనల్లో భద్రతా వైఫల్యం బయట పడుతోందన్నారు. జగన్ పర్యటనలో భద్రత ఇవ్వకుండా ప్రభుత్వం కుట్ర చేస్తున్నారన్నారు. నెల్లూరు పర్యటనలో ప్రజలను రాకుండా అనేక ఆంక్షలు విధిస్తున్నారు..నెల్లూరును పోలీసులతో అష్టదిగ్బంధం చేశారు. దుష్ట సంప్రదాయానికి ప్రభుత్వం తెర లేపింది..జగన్ పర్యటనకు జన సమీకరణ అవసరం లేదన్నారు స్వచ్ఛందంగా వేలాది మంది తరలివస్తారన్నారు. గత వైసీపీ పాలనలో ఇలానే ఆంక్షలు పెట్టింటే మీరు రాష్ట్రంలో తిరిగే వారా అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మహమ్మద్ షఫీ, రాష్ట్ర మైనార్టీ జనరల్ సెక్రెటరీ అలీ అక్బర్, రాష్ట్ర బీసీ సెల్ సెక్రెటరీ బసవరాజు, జిల్లా అధికార ప్రతినిధి జయచంద్రారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు బంగారు నాగయ్య యాదవ్, జిల్లా కార్యదర్శి రమేష్ రెడ్డి, జిల్లా వాలంటరీస్ వింగ్ ఉపాధ్యక్షులు రిజ్వాన్,మైనార్టీ జిల్లా జనరల్ సెక్రెటరీ జమీల్, వైఎస్ఆర్టీయుసీ నగర అధ్యక్షుడు నాగరాజు, నగర కార్యదర్శి మాస్టర్ అహ్మద్, నాయకులు అక్బర్ అలీ, అబ్దుల్లా, తదితరులు ఉన్నారు.

జగన్మోహన్ రెడ్డిని కలిసిన దుబాయి, కువైట్ ఎన్ఆర్ఐలు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : వై.యస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎన్.ఆర్.ఐ. గ్లోబల్ కన్వీనర్ ఏ. సాంబశివారెడ్డి ఆధ్వర్యములో గల్ఫ్ కన్వీనర్ ఇలియాస్ బి.హెచ్.తో కలిసి దుబాయి, కువైట్ కో కన్వీనర్లు సయ్యద్ అక్రం, షా హుస్సేన్, దుబాయి గవర్నింగ్ కౌన్సిల్ సభ్యులు గూడూరు కోటేశ్వర్ రెడ్డి, షేక్ అబ్దుల్లా, కలిసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఇలియాస్, అక్రమ్, కోటేశ్వర్ రెడ్డి, చక్రవర్తి, షా హుస్సేన్, అబ్దుల్లా, మాట్లాడుతూ చిన్న గల్ఫ్ లో ఉన్న కమిటీ సభ్యులు పార్టీ అభ్యున్నితి కొరకు చేస్తున్న పనులు మరియు పార్టీ పేరుతో గల్ఫ్ లో సమస్యలలో ఉన్న ప్రవాసాంధ్రులను వారి సమస్యను ఏ విధంగా పరిష్కరించి స్వదేశానికి పంపుతున్నారన్న వివరాలు తెలిపారు. వై.యస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి ప్రజానేత వై.యస్. జగన్మోహన్ రెడ్డి గల్ఫ్ లో ఉన్న మన పార్టీ కమిటీ సభ్యులు పార్టీ అభ్యున్నితి కొరకు చేస్తున్న పనుల గురించి అభినందిస్తూ పార్టీ కొరకు కష్ట పడే వారికి గుర్తించి మన ప్రభుత్వం వచ్చిన తర్వాత సముచిత స్థానం కల్పిస్తానని హామీ ఇచ్చారు. రాణి తెలిపారు.ఈ సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎన్.ఆర్.ఐ గ్లోబల్ కన్వీనర్ ఏ. సాంబశివారెడ్డి, కడప యువ నాయకులు ఉమైర్ పాల్గొన్నారు.

ఘనంగా సుభాన్ భాష జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప నగరంలో వికాస్ విద్యాసంస్థల అధినేత సుభాన్ బాషా పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. నగరంలోని మజీద్ ఏ హంజా ట్రస్ట్కు ఆయన పుట్టినరోజు సందర్భంగా సుభాన్ భాష సోదరుడు సుల్తాన్ బాబా రూ.2 లక్షల చెక్కును మజీద్ ప్రతినిధులకు అందజేశారు. అలాగే నగరంలోని ప్రేమాలయ అనాధ శరణానికి పదివేల రూపాయలు అందజేశారు. అనంతరం ఉచిత అన్నదాన కార్యక్రమం నిర్వహించి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా సుల్తాన్ బాబా మాట్లాడుతూ సుభాన్ భాష రాజకీయంగా సామాజికంగా ప్రజలందరికీ అందుబాటులో ఉంటున్నారన్నారు గత 35 సంవత్సరాలుగా పుట్టినరోజు సందర్భంగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అన్నారు. ప్రజలు తరచుగా వృధా ఖర్చు చేస్తారనీ అలాకాకుండా ఆయన పుట్టినరోజు సందర్భంగా, మసీదు అభివృద్ధికి డబ్బు ఇవ్వడం సంతోషంగా ఉందని అన్నారు. ఆయన మరింత ఎత్తుకు ఎదగాలని ఆకాంక్షించారు. నగర రాజకీయ నాయకులు అతన్ని అభినందించారు. మసీదు ట్రస్ట్ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

రైతులకు ఉచితంగా కంది మినికిట్స్ పంపిణీ

విశాలాంధ్ర -ముద్దనూరు : మండలం లోని బొందలకుంట రైతు సేవాకేంద్రంలో రైతులకు ఉచితంగా కంది మినికిట్స్ పంపిణీ చేసినట్లు వ్యవసాయ అధికారి వెంకట క్రిష్ణారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు వ్యవసాయ శాఖ తరుపున కందులు,జ ొన్నలు, మినుములు,రాగి విత్తనాలను బయోమెట్రిక్ పద్ధతిలో డీ క్రిష్ యాప్ ద్వారా ఉచితంగా పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు.రైతులు విత్తనాలు తమ పొలములో సాగు చేసి పంట నమోదు చేయించుకోవాలి అన్నారు.విత్తనాలు తీసుకున్న ప్రతి రైతు సద్విని యోగం చేసుకోవాలి అన్నారు. 65 మంది రైతులకు మినికిట్స్ ను పంపి ణీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు పాల్గొన్నారు.

శ్రీ భువన విద్యాలయంలో

స్కౌట్స్ అండ్ గైడ్స్ యూనిట్ల ప్రారంభం

విశాలాంధ్ర -పీలేరు: పీలేరు శ్రీ భువన విద్యాలయంలో స్కౌట్స్ అండ్ గైడ్స్ యూనిట్లను ప్రారంభించే నిమిత్తం పాఠశాల కరస్పాండెంట్ ఉమా రమాదేవి మరియు ప్రిన్సిపాల్ గుణలక్ష్మి సంబంధిత అధికారులకు వినతి పత్రాన్ని అందజేశారు. ఆమె వినతిని పరిశీలించిన అనంతరం, అన్నమయ్య జిల్లా విద్యాశాఖాధికారి అనుమతులతో స్కౌట్స్ అండ్ గైడ్స్ యూనిట్ల ఏర్పాటుకు అనుమతినిచ్చారు.ఈ నేపథ్యంలో కడప అన్నమయ్య జిల్లాల స్కౌట్స్ అండ్ గైడ్స్ జిల్లా అధికారి లక్ష్మీకర్ బుధవారం పీలేరు శ్రీ భువన విద్యాలయాన్ని సందర్శించారు. విద్యార్థులలో సేవా భావన, సామూహిక చింతన, నాయకత్వ లక్షణాలను అభివృద్ధి చేయడంలో స్కౌట్స్ అండ్ గైడ్స్ పాత్ర అమోఘమని ఆయన పేర్కొన్నారు.విద్యార్థుల అభివృద్ధికి ఉపాధ్యాయుల సహకారం ప్రశంసనీయమని, తదుపరి దశలో రాష్ట్ర స్థాయిలో ప్రాతినిధ్యం వహించేలా యూనిట్ను మరింత మెరుగుపరిచే దిశగా చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు.

ఆరోగ్య ఉప కేంద్రానికి కుర్చీలు వితరణ

విశాలాంధ్ర - పీలేరు : పీలేరు మండలం దొడ్డిపల్లి గ్రామంలో ఉన్న ప్రాథమిక ఉప ఆరోగ్య కేంద్రానికి సహృదయంతో 20 కుర్చీలు వితరణ చేసి తన ఉదారత చాటుకున్న ఏఎంసీ డైరెక్టర్ గోళ్ళ కిషోర్ నాయుడు. గ్రామంలోని ఉప ఆరోగ్య కేంద్రంలో పనిచేసే సిబ్బంది కుర్చీలు కావాలని కోరగా వెంటనే 20 కుర్చీలు అందజేశారు.ఆయన మాట్లాడుతూ ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు వైద్య సిబ్బంది కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలుగుదేశం పార్టీ దొడ్డిపల్లి ఇంచార్జ్ నారే సతీష్ కుమార్ రెడ్డి, తూగంటి రెడ్డప్ప, గుండ్లూరు నాగరాజా, గోళ్ళ సునీల్, వేణుగోపాల్ రమేష్, సురేష్, వైద్య సిబ్బంది పి. అమ్మాజి,రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

నాణ్యమైన ఎరువులను విక్రయించాలి: బిటెక్ రవి

విశాలాంధ్ర-పులివెందుల: రైతులకు నాణ్యమైన ఎరువులు విక్రయించాలని పులివెందుల అసెంబ్లీ టిడిపి ఇన్‌చార్జి బిటెక్ రవి (మారెడ్డి రవీంద్రనాథరెడ్డి) కోరారు. పులివెందుల మున్సిపాలిటీలో టీడీపీ నాయకుడు సారెడ్డి గంగాధర్ రెడ్డి ఎరువుల దుకాణాన్ని బుధవారం ఆయన నాయకులు, కార్యకర్తలతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు బాగుంటేనే అందరూ బాగుంటారన్నారు. రైతులకు నాణ్యమైన ఎరువులు, మందులు అందజేయాలని రైతులకు ఎరువులు, మందులు కొరత లేకుండా చేసి రైతన్నల మన్ననలు పొందాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో తుంగభద్ర ప్రాజెక్టు హైలెవెల్ కెనాల్ చైర్మన్ మారెడ్డి జోగిరెడ్డి లింగాల మండల టీడీపీ సీనియర్ నాయకుడు, దేవిరెడ్డి సంజీవ రెడ్డి, పులివెందుల మాజీ పట్టణ అధ్యక్షుడు మద్దూరు వెంకట్రామిరెడ్డి రెడ్డి, తొండూరు మండల టీడీపీ ఇంచార్జ్ శివ మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఉప ఎన్నికకు పార్టీలకతీతంగా సహకరించాలి

- ఎంపీ అవినాష్‌రెడ్డి వినతి

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందుల జెడ్పీటీసీ ఉప ఎన్నిక కు పార్టీలకతీతంగా సహకరించాలని కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి విన్నవించారు. స్థానిక వైసిపి కార్యాలయంలో బుధవారం ఆయన ఈ విషయాన్ని మీడియాకు వివరించారు. ఆయన మాట్లాడుతూ వైసిపి తరపున గెలిచిన మహేశ్వరరెడ్డి ఆకస్మిక మరణంతో ఉప ఎన్నికల అనివార్యమైందన్నారు. ఈ నేపథ్యంలో ఆయన భార్య తుమ్మల ఉమాదేవి లేదా ఆయన తనయుడు హేమంత్‌రెడ్డి ఇద్దరిలో ఒకరికి సీటు కేటాయిస్తామన్నారు. గతంలో కూడా ఇలాంటి సంఘటనలు జరిగినప్పుడు వారి కుటుంబసభ్యులకు సీటు కేటాయించడం ఆనవాయితీగా వచ్చేదన్నారు. ఇందులో భాగంగా మండలనాయకులతో చర్చించి మహేశ్వరరెడ్డి కుటుంబానికే సీటు ఇవ్వాలని ఏక వాక్య తీర్మానము చేశామన్నారు. అలాగే అన్ని పార్టీలు సహాకించాలని కోరారు. గురు లేదా శుక్రవారం నామినేషన్ కార్యక్రమం ఉంటుందని తెలిపారు. సహకరించిన మండల నాయకులకు ధన్యవాదాలు తెలిపారు.

వెలుగు సేవా సంస్థకు జాతీయ అవార్డు



విశాలాంధ్ర-మదనపల్లె: మదనపల్లెలో సేవా మార్గంలో నిలకడగా ముందుకెళ్తున్న వెలుగు సేవా సంస్థకు జాతీయ స్థాయిలో అత్యంత ప్రతిష్ఠాత్మకమైన 19వ "సేవా ధార్మిక్ అవార్డు" వరించింది. ఈ సందర్భంగా వరంగల్‌లోని కాళోజీ కళాక్షేత్రం ఆడిటోరియంలో జూలై 26న అవార్డు కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి కేంద్ర, రాష్ట్ర స్థాయి ప్రముఖులు, పారిశ్రామికవేత్తలు, మానవతావాదులు హాజరయ్యారు. దేశవ్యాప్తంగా నాలుగు రాష్ట్రాల నుండి ఎన్నికైన సంస్థలలో తమిళనాడు నుండి అక్షయ ట్రస్ట్, మహారాష్ట్ర నుండి పల్లవి, తెలంగాణ నుండి అభయ ఫౌండేషన్, ఆంధ్రప్రదేశ్ నుండి ఏకైక ప్రతినిధిగా వెలుగు ఎంపిక కావడం గౌరవంగా నిలిచింది.

ఎమ్మెల్సీ రామగోపాల్‌రెడ్డికి తోలుబొమ్మ బహుకరణ

విశాలాంధ్ర-పులివెందుల: పట్టణంలోని ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్‌రెడ్డి గృహంలో తోలుబొమ్మను బుధవారం తోటబొమ్మ కళాకారుడు నిమ్మలకుంట కుల్లాయప్ప బహుకరించారు. సత్యసాయి జిల్లా, ధర్మవరం మండలం నిమ్మలకుంట గ్రామంలోని తోలుబొమ్మ కళాకారులైన దలవాయి కులాయప్ప, దలవాయి శివమ్మలకు హస్తకళల విభాగంలో ఇటీవలనే జాతీయ అవార్డులను పొందారు. ఢిల్లీలో జరిగిన హస్తకళల ప్రదర్శనలో ఒకే కుటుంబానికి చెందిన తల్లి, కొడుకులు. ఈ తోలుబొమ్మ కళాకారులకు జాతీయస్థాయిలో అవార్డులు లభించడం పట్ల రామగోపాల్ రెడ్డి వారిని అభినందించి, శుభాకాంక్షలు తెలిపారు. అంతరించిపోకుండా ఇలాంటి కలలను కాపాడుకుంటూ శ్రీకృష్ణ చరిత విశ్వరూప హనుమాన్ వంటి కళాఖండాలను రూపొందించి ఆదర్శంగా నిలిచారు. ఇలాంటి వాలి స్ఫూర్తితో యువత ప్రాచీన కళలను కాపాడుకునే చొరవ తీసుకోవాలని శాసనమండలి సభ్యులు ఆకాంక్షించారు. దేశస్థాయిలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఖ్యాతి తెచ్చినందుకు వారిని ప్రశంసించారు. అనంతరం దలవాయి శివమ్మకు ప్రతిష్ఠాత్మక పద్మశ్రీ అవార్డు ఎంపికకు కేంద్ర ప్రభుత్వానికి సిఫారసు చేశారు.

ఎస్సీ, ఎస్టీ పారిశ్రామికవేత్తలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలి

- జాతీయ ఎస్సీ ఎస్టీ హబ్ అధికారి ఎస్ సురేష్

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్: ఎస్సీ, ఎస్టీ పారిశ్రామికవేత్తలు అవకాశాలను అందిపుచ్చుకొని సామాజికంగా ఆర్థికంగా అభివృద్ధి చెందాలని జాతీయ ఎస్సీ ఎస్టీ హబ్ అధికారి ఎస్. సురేష్ అన్నారు. బుధవారం స్థానిక కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో కేంద్ర ప్రభుత్వ ఎంఎస్ఎంఈ మంత్రిత్వ శాఖ, జాతీయ ఎస్సీ ఎస్టీ హబ్ హైదరాబాద్ ఆధ్వర్యంలో ఎస్సీ, ఎస్టీ మహిళ పారిశ్రామికవేత్తలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ ఎస్సీ ఎస్టీ హబ్ అధికారి ఎస్.సురేష్ మాట్లాడుతూ.... కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ఎస్సీ ఎస్టీ పారిశ్రామికవేత్తలు వినియోగించుకోవాలని కోరారు. ఎంఎస్ఎంఈ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించే ఎస్సీ ఎస్టీ యూనిట్లు అన్ని రీయింబర్స్‌మెంట్ పథకాలలో నమోదు చేసుకొని లబ్ధి పొందాలని సూచించారు. ఎస్సీ ఎస్టీ పారిశ్రామికవేత్తలకు రుణాలు ప్రయోజనాలను పొందేందుకు పూర్తి మద్దతు ఇవ్వడానికి బ్యాంకులు పారిశ్రామిక సంస్థలు ముందుకు రావాలన్నారు. అలాగే ఔత్సాహిక పారిశ్రామికవేత్తలతో ఇంట్రాక్షన్ జరిపి వారి సందేహాలను నివృత్తి చేశారు. ఆంధ్ర తెలంగాణలలో అన్ని జిల్లాల వ్యాపార సంఘాలు ఎస్సీ కార్పొరేషన్ బ్యాంకర్లతో మరియు ప్రభుత్వ ఏజెన్సీలతో ఎస్సీ ఎస్టీ పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించడానికి పలు కార్యక్రమాలు నిర్వహించామని తెలిపారు. 75 కంటే ఎక్కువ ఎస్సీ, ఎస్టీ ఎంఎస్ఎం ఈ అవగాహన సదస్సులలో పాల్గొని ఎస్సీ, ఎస్టీ మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో లీడ్ బ్యాంకు మేనేజర్ జనార్ధన, పరిశ్రమల శాఖ జిఎం చాంద్ బాషా, ఏపీఐఐసీ జెడ్ ఎం శ్రీనివాసమూర్తి, జాతీయ ఎస్సీ ఎస్టీ హబ్ సభ్యులు వసంత్,యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అధికారులు పాల్గొన్నారు.

నారాయణ పాఠశాలలో తనిఖీలు

విశాలాంధ్ర-వేంపల్లి: వేంపల్లి అగ్నిమాపక పోలీస్ స్టేషను సందర్శించడానికి వచ్చిన రీజనల్ ఆఫీసర్ భూపాల్ రెడ్డి వేంపల్లిలోని నారాయణ ఆంగ్ల మాధ్యమ పాఠశాల చైర్మన్ కొట్టి నారాయణ రెడ్డి ఆహ్వానం మేరకు పాఠశాలను, సందర్శించి విద్యార్థులకు అగ్నిమాపక సమయాల్లో తీసుకోవలసిన జాగ్రత్తల గురించి అవగాహన కల్పిస్తూ, అదేవిధంగా, ఇంట్లో వంట గ్యాస్ పేలినప్పుడు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి అని విద్యార్థులకు వివరించారు. తదనంతరం పాఠశాల చైర్మన్ కొట్టే నారాయణరెడ్డి మాట్లాడుతూ భూపాల్ రెడ్డి పాఠశాలకు రావడం చాలా సంతోషకరమైన విషయమని హర్షం వ్యక్తం చేస్తూ ఆయనను సన్మానించి సత్కరించారు.

టిటనస్ వ్యాక్సిన్ డ్రైవ్ విజయవంతం

- 100 మంది విద్యార్థులకు వ్యాక్సినేషన్

విశాలాంధ్ర-రాయచోటి: పట్టణంలోని గవర్నమెంట్ పాలిటెక్నిక్ కాలేజ్, విద్యార్థులకు టిటనస్ వ్యాక్సిన్ డ్రైవ్ ఒక- రోజు ఆరోగ్య కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. 100 మంది విద్యార్థులకు టిటనస్ వ్యాక్సినేషన్ విజయవంతంగా పూర్తి చేశారు. ఈ సందర్భంగా డిపిఎంఓ ఎం.రియాజ్ బైగ్, సూపర్వైజర్ ఎస్.నూర్జహాన్, ఎం.నంద కుమారి,పిసిరణమ్మలు టిటనస్ వ్యాక్సిన్ అవసరం, ఉపయోగాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఇన్చార్జ్ ప్రిన్సిపాల్ చెన్నకేశవ ప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థుల ఆరోగ్య భద్రత కోసం ఇటువంటి కార్యక్రమాలు చాలా అవసరం. వ్యాక్సినేషన్ అనేది ప్రతి ఒక్కరికీ తప్పనిసరి. 100 మంది విద్యార్థులు వ్యాక్సినేషన్ తీసుకున్నందుకు ఆనందంగా ఉందని తెలిపారు. ఎన్ఎస్ఎస్ విభాగం, కళాశాల సిబ్బంది, విద్యార్థుల సహకారంతో ఈ కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. రిసోర్స్ పర్సన్ ఎం. రియాజ్ బైగ్ మాట్లాడుతూ టనస్ వ్యాక్సిన్ అనేది ప్రతి ఒక్కరికీ తప్పనిసరి. ఇది ప్రమాదకరమైన అంటువ్యాధులను నివారించడంలో కీలక పాత్ర పోషిస్తుందన్నారు. యువత ఆరోగ్యంపై శ్రద్ధ చూపాలి, వ్యాక్సినేషన్ లాంటి ముందుజాగ్రత్తలు తీసుకోవడం ద్వారా మన సమాజాన్ని ఆరోగ్యంగా ఉంచవచ్చునని తెలిపారు.

అంతర్జాతీయ మానవ అక్రమ రవాణాపై అవగాహన

విశాలాంధ్ర-మదనపల్లె: చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు ఎంపీ ఆనందన్ ఆదేశాల మేరకు జన జాగృతి సేవా సమితి ఫౌండర్, బిజెపి మహిళా మోర్చా డిస్ట్రిక్ట్ వైస్ ప్రెసిడెంట్, ప్రముఖ న్యాయవాది బాల జ్యోతి విచ్చేశారు. ముత్తు ఆంగ్ల మాధ్యమ పాఠశాలలోని చిన్నారులు ఉపాధ్యాయులు, సంస్థ జనరల్ సెక్రెటరీ కవితరాణి బాలజ్యోతికి స్వాగతం పలికారు. బాలజ్యోతి మాట్లాడుతూ మానవ అక్రమ రవాణా ఎక్కువగా పిల్లలు మహిళలు వృద్ధులుపై జరుగుతున్నదని, ఈ మానవ అక్రమ రవాణాపై ప్రతి ఒక్క బిడ్డ అవగాహన కలిగి ఉండాలన్నారు. సమాజంలో ఎవరైనా కొత్త వ్యక్తులు వస్తే వారితో మాట్లాడకుండా వారు ఇచ్చిన వస్తువులు తీసుకోకుండా పిల్లలపై ఎలాంటి అఘాయిత్యాలు జరిగినా వెంటనే అరవాలని, 100, 1030 హెల్ప్‌లైన్‌లకి ఫోన్ చేసి సమాచారాన్ని అందించాలన్నారు. తల్లిదండ్రులు చెప్పినట్లు సంస్థలోని పెద్దవారు చెప్పినట్లు మెలగాలని పిల్లలకు అర్థమయ్యే విధంగా క్షుణ్ణంగా తెలియజేసి మానవ అక్రమ రవాణా ఫ్లకార్డులను వాటి మీద ఉన్న స్లొగన్స్ పిల్లలతో చదివించారు. కార్యక్రమంలో చైతన్య సేవా సంస్థ ఉపాధ్యాయుల బృందం, ఉపాధ్యాయేతర బృందం ఆనంద వృద్ధాశ్రమంలోని వృద్ధులు, పాఠశాల పాల్గొన్నారు.

ఉద్యోగ, ఉపాధ్యాయుల బకాయిల చెల్లింపులకై 2న ధర్నా



విశాలాంధ్ర-కడప కార్పొరేషన్: ప్రభుత్వ బడులలో పని చేసే ఉపాధ్యాయులను బోధనేతర పనుల నుండి మినహాయించి బోధనకే పరిమితం చేయాలని, బోధనను హరించే యాప్లను పూర్తిగా రద్దు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధ్యాయులకు చెల్లించాల్సిన బకాయిలను వెంటనే చెల్లించాలని కడప జిల్లా ఫ్యాప్టో చైర్మన్, సెక్రటరీ జనరల్ ఇలియాస్ బాషా, రాళ్ళపల్లి అబ్దుల్లా డిమాండ్ చేశారు. ఉపాధ్యాయ సంఘాల సమాఖ్య రాష్ట్ర సంఘ ఇచ్చిన పిలుపుమేరకు విద్యారంగ, ఆర్థిక సమస్యల పరిష్కారానికై ఆగస్టు 2వ తేదీన కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా విజయవంతం చేయడానికి ముందస్తు సమావేశం బుధవారం సాయంత్రం స్థానిక వివిఆర్ యస్‌టియు భవన్‌లో ఫ్యాప్టో కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ విద్యా రంగంలోని సమస్యలను పరిష్కరించాలని ఉద్యోగ ఉపాధ్యాయులకు చెల్లించాల్సిన బకాయిలను చెల్లించాలని, అనేక రూపాలలో అనేక సార్లు ఉద్యమాలు చేసినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం స్పందించక పోవడంతో 2న కడప జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించడం జరుగుతుందని, విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. విజయ్‌కుమార్, సంగమేశ్వర్ రెడ్డి, ఖాద ర్ బాషా, సుబ్బారెడ్డి, నాయకులు సురేష్ బా బు, మహేష్‌బాబు, రామచంద్రరెడ్డి, రామ మోహన్, శివారెడ్డి, జనార్దన్‌రెడ్డి, శ్రీనివాసులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర అక్షరాక్షరం అభ్యుదయం

విలేకరులు కావలెను

విశాలాంధ్ర కడప, అన్నమయ్య జిల్లాలో దిగువ పేర్కొన్న మండలాలలో
పనిచేయుటకు విలేకరులు కావలెను.
ఇంటర్‌మీడియట్ చదివి, తెలుగు భాషా పరిజ్ఞానం కలిగిన వ్యక్తులు అర్హులు.

పనిచేయవలసిన మండలాలు :

కమలాపురం, జమ్మలమడుగు, ఒంటిమిట్ట, దువ్వూరు, వి.యన్.పల్లి, వల్లూరు,
చక్రాయపేట, సిద్ధవటం, బద్వేల్ రూరల్, పెద్దముడియం, రాజుపాలెం, చాపాడు, గోపవరం,
బి.కోడూరు, సి.కె.దిన్నె, కాశినాయన, చిట్వేల్, పుల్లంపేట, చిన్నమండ్యం, కె.వి.పల్లి,
కలకడ, కురబలకోట, రైల్వేకోడూరు రూరల్, పీలేరు రూరల్,
తంబళ్లపల్లి, నిమ్మనపల్లి, పెనగలూరు, ఓబులవారిపల్లి, మదనపల్లి రూరల్

వివరాలకు: 99855 89444